www.ninadam.co.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 24- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 97 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ట్రైనీ ఐఏఎస్‌కు ముందస్తు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: మాజీ ఐఏఎస్ ట్రైనీ ఆఫీసర్ పూజా ఖేద్కర్‌కు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అక్రమ రీతిలో యూపీఎస్సీ పరీక్షను ఆమె క్లియర్ చేసినట్లు ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఓబీసీ, దివ్యాంగ కోటాలో లబ్ధి పొందేందుకు పూజా ఖేద్కర్ .. యూపీఎస్సీని తప్పుదోవ పట్టించినట్లు జస్టిస్ చంద్ర ధారి సింగ్ పేర్కొన్నారు. అర్హత లేకున్నా ...

2వ పేజిలో..


## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

- 44 గ్రామాల మంచినీటి పనులకు మరమ్మతులు
- కృష్ణా జిల్లాలో పలు పనులకు శంకుస్థాపన



# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

### దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు



- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ



ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

- న్యూఢిల్లీ (నినాదం)

తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు.

2వ పేజిలో..

## నేటి నుంచి జగన్ పులివెందుల పర్యటన


4రోజులపాటు సొతూరులోనే మకాం..



కడప,(నినాదం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నేటినుంచి పులివెందులలో పర్యటించ నున్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు సొంత నియోజవర్గంలో జగన్ పర్యటిస్తారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని.. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పర్యటన మొదలవుతుంది.

## ఇటుక బట్టీ గోడ కూలి..

నలుగురు చిన్నారులు మృతి




చండీగఢ్,(నినాదం): నిద్రిస్తున్న పిల్లలపై ఇటుక బట్టీ గోడ కూలింది. ఈ సంఘటనలో నలుగురు చిన్నారులు మరణించారు. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉందని పోలీసులు తెలిపారు. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

2వ పేజిలో..

## ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి

పసి పిల్లలతో సహా ముగ్గురు మృతి



ముంబై, (నినాదం): ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు.

2వ పేజిలో..

### డబ్బులు కట్టినంత మాత్రాన

## పేర్ని దొర అవుతాడా..

### పేర్ని నానికి సహకరించే అధికారులపై చర్యలు

బియ్యం మాయంపై ప్రత్యేక దర్యాప్తును కోరుతా
మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

విజయవాడ, (నినాదం): వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోదాముల్లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు సీరియస్ అయ్యారు. ఈ కేసులో పేర్ని నానికి సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. విచారణలో భాగంగా అధికారుల పాత్ర ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు.



రేషన్ బియ్యం కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫార్సు చేస్తానన్నారు. తప్పు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా? అని మంత్రి ప్రశ్నించారు. పదేపదే నీతి వ్యాఖ్యలు చెప్పే పేర్ని నాని.. ఇపుడు ఎక్కడ ఉన్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. పేదల బియ్యం కొట్టేసిన పేర్ని నానిని పంది కొక్కులా చూడాలి. నీతులు చెప్పే నాని ఇప్పుడు అడ్రస్ లేరు. దొంగ పనులు చేసి.. నిత్యం నీతులు చెప్పేవారు. తప్పు చేసి డబ్బులు కడితే దొర అవుతాడా?. పదేపదే నీతి వ్యాఖ్యలు చెప్పే నాని.. ఇపుడు ఎక్కడ ఉన్నారు?. పేర్ని నాని కుటుంబం స్కాం చేసింది వాస్తవం, అది స్వయానా నాని ఒప్పుకున్నారు. దారి మళ్లిన పీడీఎస్ రైస్ స్కాంపై వివరణ ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారు.

2వ పేజిలో..

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

### బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ

- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మత్తులు
- 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



- అమరావతి, (నినాదం)

స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.

సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ధి జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరిం చేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు

2వ పేజిలో..

## విజయసాయి దోపిడి అంతాఇంతా కాదు

మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు

అమరావతి, (నినాదం):



వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి దోపిడీ ముఠా చేయని కుంభకోణం లేదని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. విజయసాయి వియ్యంకుడికి ఆదాయం కోసం ప్రజలపై ట్రూఅప్ ఛార్జీలు వేశారన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

జెన్‌కోకు విజయసాయి అనుబంధ సంస్థ బొగ్గు అమ్మిందని ఆరోపించారు. 4.5 లక్షల టన్నుల నాసిరకం బొగ్గును.. టన్ను రూ.8,500లకు విక్రయించింద న్నారు. అధిక ధరకు కొని ప్రజలపై విద్యుత్ భారం మోపా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రైడెంట్ నాలెడ్జ్ కంపెనీ నాసిరకం బొగ్గు సరఫరాపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని.. దీనిపై సీఐడీ, విజిలెన్స్ ఎందుకు చర్యలకు ఉపక్రమించట్లేదని ప్రశ్నించారు. విజయసాయి దొంగల ముఠాపై సమగ్ర విచారణ జరిపి చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ కుంభకోణాలపై చర్యలకు వివిధ శాఖల్లో సిబ్బంది కూడా సరిపోవట్లేదని వ్యాఖ్యానించారు. 108, 104 స్కామ్ పైనా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని సోమిరెడ్డి కోరారు.

### గత ఐదేళ్లుగా

## రైతుల్లో ఆవేదన

కూటమి ప్రభుత్వం రాకతో భరోసా
రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు



అమరావతి, (నినాదం) గత ఐదేళ్లలో రైతు బక్క చిక్కిపోయాడని.. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి అచ్చెన్న శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్ల రైతుకు మద్దతు ధర లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టిందని.. అవన్నీ తాము వచ్చాక క్లియర్ చేశామని తెలిపారు. ఈ యేడాది పెద్ద ఎత్తున దిగుబడి వచ్చిందన్నారు.

2వ పేజిలో..

## కడప కార్పోరేషన్‌లో రసాభాస

- మహిళను అవమనపర్చడం దారుణమని నిరసన
- నిలుచునే సమావేశంలో ఎమ్మెల్యే మాధవి ప్రసంగం
- వైకాపా, టిడిపి శ్రేణుల పరస్పర విమర్శలతో ఉద్రిక్తత
- ముందుజాగ్రత్తగా 144 సెక్షన్ విధించిన పోలీసులు

ఎమ్మెల్యే మాధవీరెడ్డికి
కుర్చీ లేకుండా అవమానం
మేయర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే

02

# జూన్ 12కల్లా 1.18 లక్షల టిడ్కో గృహాలు పూర్తి

అమరావతి, (నినాదం) రాజధాని అమరావతిలో మరో రూ.2,723 కోట్లతో నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 44వ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఇప్పటి వరకు రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో అమరావతి రాజధాని అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం అన్నారు.

## టిడ్కోగృహాలను పూర్తికి రూ.102 కోట్ల చెల్లింపు

- అమరావతి జోన్-7,10 లే అవుట్ల రోడ్ల నిర్మాణం
- రూ.2,723 కోట్లతో అమరావతి పనులకు సిఎం ఆమోదం
- వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

జధాని అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయం అన్నారు. రాజధాని భూములు అమ్మగా వచ్చే సొమ్మునే రుణాలు తీర్చేందుకు ఉపయోగిస్తాం అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన ఇనిర్ణయించారు. సమావేశానంతరం వివరాలను మంత్రి నారాయణ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ 12 వ తేదీ కల్లా 1.18 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 44 వ సీఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు ,టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే బ్యాంకు రుణాలు తీసుకుని నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్స్ గా మిగిలి పోయిన టిడ్కో గృహాలను

2వ పేజిలో..



## మూడు పెళ్లిళ్లు...

రూ.1.25 కోట్ల మేర లూటీ
మహిళను అరెస్టు చేసిన పోలీసులు



జైపూర్: ఒక మహిళ పలువురిని పెళ్లాడింది. ఆ తర్వాత వారి నుంచి విడిపోయి డబ్బులు డిమాండ్ చేసింది. ఇలా ఇప్పటి వరకు ముగ్గురిని వివాహం చేసుకున్నది. వారి నుంచి రూ.1.25 కోట్ల మేర లూటీ చేసింది. మూడో భర్త ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. 'లూటీ వధువు'గా పేర్కొన్న ఆ మహిళను అరెస్ట్ చేశారు.

2వ పేజిలో..

# తెలంగాణాలో బ్యాంకుల పనితీరుపై ఎస్ఎల్‌బిసి సమీక్ష

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బిసి) తెలంగాణ 43వ త్రైమాసిక సమీక్ష సమావేశం ఈరోజు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో జరిగింది. సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో రాష్ట్రంలో బ్యాంకుల పనితీరును సమీక్షించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక) కె. రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్, ఎస్‌బిఐ సిజిఎం రాజేష్ కుమార్, ఎస్‌బిఐ జిఎం మరియు ఎస్ఎల్‌బిసి కన్వీనర్ ప్రకాష్ చంద్ర బరోర్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ఎస్‌బిఐ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 23,312 కోట్లు పెరిగి రూ. 8,03,265 కోట్లకు చేరుకున్నాయని, బ్యాంకుల మొత్తం అడ్వాన్సులు రూ. 42,800 కోట్లు పెరిగి రూ. 10,21,858 కోట్లకు చేరుకున్నాయని, సిడి నిష్పత్తి 127.21%గా ఉందని తెలిపారు. వ్యవసాయ రంగానికి రుణాలు మంజూరు చేయడంలో వేగం పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయం, బలహీన వర్గాలు మరియు స్వయం సహాయక బృందాలకు రుణాలు మంజూరు చేయడంపై దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడానికి బ్యాంకులు సృజనాత్మకంగా వ్యూహరచన చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక) కె. రామకృష్ణారావు కోరారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్ కూడా ప్రసంగించారు. ఎస్ఎల్‌బిసి కన్వీనర్ ప్రకాష్ చంద్ర బరోర్ ధన్యవాదాలు తెలిపారు.




## మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ ఎలా క్రాక్ చేయాలి పై సెమినార్



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) లో "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ ఎలా క్రాక్ చేయాలి: యూపీఎస్సీ మాస్టర్ క్లాస్" అనే సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఏర్పాటు చేసింది. ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ పీ. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్‌లో ఎంపిక కావడం ద్వారా సమాజ సేవకు న్యాయబద్ధమైన అధికారం లభిస్తుందని చెప్పారు. అకాడమీ చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్ మాట్లాడుతూ పరీక్ష పాసయ్యే దానికి క్రమశిక్షణ చాలా అవసరమనీ, దానిపై విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. రఘువీర్ అధ్యక్షత వహించి విద్యార్థులకు విలువైన సలహాలు అందించారు. వైస్ ప్రిన్సిపాళ్లు డా. డి. తిరుమల రావు మరియు డా. జి. సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ ద్వారా సులభతర సేవలు

- మార్కెట్ యార్డ్ ప్రాంతంలో రవాణాశాఖ విభాగం
- ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




**పుట్టపర్తి:** ప్రజలకు రవాణా శాఖ ద్వారా సేవలన్నీ సులభతరంగా అందించాలన్న ధ్యేయంతో ధర్మవరం మార్కెట్ యార్డ్ ప్రాంతంలో రవాణా శాఖ విభాగంను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్య శాఖల మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డులో రవాణా శాఖ ఏర్పాటుచేసిన సేవలను మంత్రి ప్రారంభించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కరుణాసాగర్, కదిరి ఎం .వి.ఐ వరప్రసాద్ , ధర్మవరం ఎం.వి.ఐ రాణి, ఆర్డీవో మహేష్ ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర జనసేన నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాహనాల కు సంబంధించి లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఎల్ ఎల్ ఆర్, ఫిట్నెస్, పర్మిట్లు మంజూరు తదితర సర్టిఫికెట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజలు రవాణా శాఖ ద్వారా సేవలు పొందాలంటే హిందూపురం, అనంతపురం, కదిరి ప్రాంతాలకు వెళ్లే వారిని ప్రస్తుతం 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించే శ్రమను తగ్గించి ప్రస్తుతం తాత్కాలికంగా రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర గౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు అవసరమైన మేరకు రవాణా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలో అనేక పరిపాలన నిర్మాణాత్మకమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో శాశ్వత రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయుటకు ఆర్డిఓ మరియు రవాణా శాఖ అధికారి ద్వారా భూసేకరణకు సంబంధించి ప్రతిపాదన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని దశాబ్దాల కాలంగా రవాణా శాఖ కార్యాలయం లేని కారణంగా ప్రజల సమస్యలను గుర్తించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి, తాడిమర్రి ధర్మవరం పట్టణంతోపాటు రాప్తాడు నియోజకవర్గం లోని రామగిరి, సి.కే.పల్లి, కనుగానపల్లి మండల ప్రజానీకానికి కూడా ప్రమాణ శాఖ సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ ఆరు మండలాలకు సంబంధించిన ప్రజలు ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. అంతేగాక చెరువులకు నీరు పటలకు సాగు నీరు జలజీవన్ మిషన్ పనులు తదితర కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మరి ముఖ్యంగా పట్టణ గ్రామాలలో గుంతలు లేకుండా రహదారుల నిర్మాణం కోసం సుమారు రూ.26 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నీరు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 70 వేల కోట్ల రూపాయల ప్రతిపాదనల ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో పెట్రోల్ ,డీజిల్ ఆదా చేసే క్రమంలో ఎలక్ట్రానిక్ వాహనాలు కూడా ప్రభుత్వం ద్వారా వాడుకలో రానున్నాయని మంత్రి తెలిపారు.




## రామగుండం ప్రగతిలో సింగరేణిది

# కీలక పాత్ర

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పూర్వ వైభవం
- సంస్థ మనుగడకు సర్కారు పూర్తి సాకారం
- కాంట్రాక్ట్ సహా కార్మికులందరికీ బోనస్
- ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాల కోసం కమిటీ
- కార్మిక హక్కులను కంటికి రెప్పలా కాపాడుతున్నాం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని డిసెంబర్ 23 (నినాదం):** రామగుండం ప్రగతికి సింగరేణి పాత్ర కీలకమని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంస్థకు పూర్వ వైభవం తెస్తామని స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.సింగరేణి 136వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు సోమవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కంపెనీ మనుగడ కోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే గుర్తుచేసారు. ప్రజా పాలనలో సింగరేణి కార్మికులకు రూ 1,90, 000రూ వరకు దసరా బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కాంట్రాక్ట్ కార్మికులకు సైతం రూ 5000ల బోనస్ ఇచ్చిన మనసున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అభివృద్ధి పనులను సాగిస్తున్నట్లు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాల కోసం కమిటీ వేసి వారికి సైతం సమన్యాయం చేసే ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుతున్నదని తెలిపారు. ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం శుభసూచకమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య యాదవ్ తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు )**

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత మరియు సహా-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవముగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | పంపిన డిమాండ్ నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవముగా స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | శ్రీకాంత్ పెరుమాండ్ల, పెరుమాండ్ల శివాజీ & పెండ్యాల సంతోష్ NLAP0110002097/ బెల్లంపల్లి ఆదిలాబాద్ | తెలంగాణ, పిన్: 505212, కరీంనగర్, పి.ఓ లక్కారం బి.ఓ., మారేడుపాక, హనుమాన్ టెంపుల్ లైన్, పెద్దపల్లి, పన్నూరు రామగిరి మంథని, ఇం.నెం. 4 86, | 12-05-2023 & Rs.4,84,161/- | 20-12-2024 |

తేది: 24-డిసెంబర్-2024, ప్రదేశము: బెల్లంపల్లి ఆదిలాబాద్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
JSN కాలనీ బ్రాంచ్, డి.నెం. 1-7-23/8, J.N.CLNY, హబ్సిగూడ, హైదరాబాద్, P.O.ST. No: 8, హైదరాబాద్-500007

Ref: HYD/SB/13045/GJR/DEC-2024 తేది: 16.12.2024

**విమోచన ప్రకటన**

రుణగ్రహీత(లు): 1. గూడూర్ జైపాల్ రెడ్డి, ఎంఐజి 2, బ్లాక్ 38, ఫ్లాట్ నెం.5, ఎపిహెచ్‌బి కాలనీ, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500044. 2. గూడూర్ ప్రశాంతి, ఎంఐజి 2, బ్లాక్ 38, ఫ్లాట్ నెం.5, ఎపిహెచ్‌బి కాలనీ, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500044. హామీదారు(లు): 3. మాది రఘు రామి రెడ్డి తండ్రి యాది రెడ్డి, ఇంటి నెం. 1-8-607, అచ్చయ్య నగర్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500044. 4. కొమ్మెర వెంకట రెడ్డి తండ్రి దామోదర్ రెడ్డి, ఫ్లాట్ నెం.206, క్యాజిల్ రెసిడెన్స్, బాపూజీ నగర్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500044.
సర్/మేడమ్
విషయం: SARFAESI యాక్టు, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు తెలంగాణ రాష్ట్రం గౌ॥ హైకోర్టు జ్యుడికేచర్, హైదరాబాద్ ద్వారా సూచించిన వాటిని అనుసరించి అమ్మకము నోటీసు ప్రచురణ తేదికంటే ముందు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు 30 రోజుల విడి నోటీసు జారీ చేయబడినది.
కెనరా బ్యాంక్, జెఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారి రూ. 12,86,058.96/- (రూపాయలు పన్నెండు లక్షల ఎనభై ఆరు వేల యాభై ఎనిమిది మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) + 30.09.2024 నుండి విడిపించుకొనే తేది వరకు పూర్తిగా వడ్డీ మరియు ఛార్జీలు మొ॥గు॥ వాటితో పాటు వడ్డీతో చెల్లించమని తేది: 30.09.2024తో డిమాండ్ నోటీసు జారీచేసిన విషయము మీకు విదితమే.
కానీ డిమాండ్ నోటీసులో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంకు యొక్క అధీకృత అధికారి తేది: 09.12.2024 నాటి స్వాధీనత నోటీసు ప్రకారం క్రింద తెలిపిన సెక్యూర్డు ఆస్తులను లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని మరియు స్వాధీనత నోటీసును విజయ క్రాంతి (తెలుగు) లో & ది సౌత్ ఇండియా టైమ్స్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో చట్టంలోని నిబంధనలను అనుసరించి తేది. 14.12.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా రూ. 13,20,100.68 (రూపాయలు పదమూడు లక్షల ఇరవై వేల ఒక వంద మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే) + తేది: 16.12.2024 నుండి వసూలయ్యే తేది వరకు వడ్డీ, ధరలు మరియు వ్యయములతో తిరిగి చెల్లించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనం పొందిన ఆస్తులను తిరిగి క్లయిమ్ చేసుకోవలసినదిగా ఆఖరి మరియు తుది అవకాశంగా భావించమని కోరుతూ, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైనా ఒక విధానములో దిన పత్రికలలో అమ్మకము నోటీసును ప్రచురించబడును.
(ఎ) సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా (బి) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా. SARFAESI యాక్టులోని సెక్షన్ 13(8) ప్రకారం ఈ దిన పత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు మీకు హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తులను విడిపించుకొను హక్కు కోల్పోవుదురు.
సదరు చట్టము/ లేదా ఏదైనా అమలులో ఉన్న ఇతర చట్టము క్రింద బ్యాంకు వారు హక్కులకు భంగం కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 16.12.2024, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

HFS Hiranandani Financial Services
**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మా టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నం. (022) 25763623. CIN No.: U65999MH2017PTC291060

**స్వాధీనతా ప్రకటన**
అనుబంధం-IV (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకముందు "HFS" గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీత (లు)/ హామీదారు(లు)లను నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. కాని సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని లాంఛనముగా చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒకవేళ జరిపినట్లయితే HFS వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు / చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీసు & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1. | కస్టమర్ ఐడి 37306 క్రింద రుణ మంజూరు రుణ ఖాతా నెం.: 4375066101011095 1. ద్రావిడం సాయి కుమార్ (రుణగ్రహీత) 2. ద్రావిడం వేణు గోపాల్ (సహ-రుణగ్రహీత) 3. ద్రావిడం రామ లక్ష్మి (సహ-రుణగ్రహీత) 4. వేణు గోపాల్ ఎలక్ట్రికల్ వర్క్స్ (సహ-రుణగ్రహీత) చిరునామా: క్ర.సం. 1, 2, 3, మరియు 4: ఇ.నెం. 23-5-1075, గౌలిపుర, షాహలిబండ చార్మినార్, హైదరాబాద్, శ్రీ సాయి స్కూల్ దగ్గర, తెలంగాణ-500065. మరియు క్ర.సం. 2 మరియు 3: 23-6-983/5, షాహలిబండ, హైదరాబాద్, తెలంగాణ-500065. | టి.ఎస్., హైదరాబాద్, గౌలిపుర వద్ద 95.31 చ.మీ.లకు సమానమైన 114.00 చ.గ.ల విస్తీర్ణము, మున్సిపల్ నెం. 23-5-1075 (పిటిఐఎన్ నెం. 1092308135) గల సదరు ఇంటి ఆస్తి యావత్తు మరియు ప్లాన్‌లో రెడ్ కలర్‌లో స్పష్టముగా వివరించబడినది మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం. 23-5-1074, దక్షిణం: మాణిక్ ప్రభు దేవాలయం, తూర్పు: మెయిన్ రోడ్డు, పడమర: లేట్ ఇకోవ మల్లయ్య ఇల్లు. | 14.10.2024 రూ. 20,05,460/- (రూపాయలు ఇరవై లక్షల ఐదు వేల నాలుగు వందల అరవై మాత్రమే) | 20.12.2024 |

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ సం/-
తేది: 24.12.2024 హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

## ఐదంతస్తుల వరకు అనుమతులు అక్కర్లే: పురపాలక శాఖ మంత్రి

**గుంటూరు:** భవన నిర్మాణాల కోసం ఐదు అంతస్తుల వరకు ఎలాంటి అనుమతులు అవసరం లేదని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే సరిపోతుందని అన్నారు. లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి రుసుము చెల్లిస్తే అనుమతులన్నీ ఇస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పట్టణాల్లో రోడ్లు, తాగునీరు, వీధిదీపాలు, వరదనీరు, ఘనవ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. పాతపన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఆచార్య నాగార్జున వర్సిటీలో రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. దీనికి 123 మంది పురపాలక కమిషనర్లు హాజరయ్యారు.

# జూన్ 12కల్లా 1.18 లక్షల టిడ్కో గృహాలు పూర్తి

### టిడ్కో గృహాలను పూర్తికి రూ.102 కోట్ల చెల్లింపు - సిఆర్‌డిఏ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రినారాయణ

**అమరావతి:** రాజధాని అమరావతిలో మరో రూ.2,723 కోట్లతో నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 44వ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఇప్పటి వరకు రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో అమరావతి రాజధాని అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం అన్నారు. జధాని అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయం అన్నారు. రాజధాని భూములు అమ్మగా వచ్చే సొమ్మునే రుణాలు తీర్చేందుకు ఉపయోగిస్తాం అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన ఇనిర్ణయించారు. సమావేశానంతరం వివరాలను మంత్రి నారాయణ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ 12 వ తేదీ కల్లా 1.18 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 44 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు ,టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే బ్యాంకు రుణాలు తీసుకుని నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్స్ గా మిగిలి పోయిన టిడ్కో గృహాలను పూర్తి చేయడానికి రూ.102 కోట్లను చెల్లించేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు ఆమోదం తెల్పారన్నారు. 2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వంచే 7,01,481 టిడ్కో గృహాలను మంజూరు చేయించి, వాటిలో 5.00 లక్షల గృహాలకు పరిపాలనాపరమైన అనుమతులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 4,54,706 గృహాలను గ్రౌండ్ చేయడం జరిగింది. అందులో 2019 నాటి 3,13,832 గృహా నిర్మాణాలను ప్రారంభించడం జరిగింది. ప్రతి యూనిట్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొత్తం రూ.3.90 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించగా, అందులో రూ.1.90 లక్షలు కేంద్ర ప్రభుత్వం, మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేలా నిర్ణయించడం జరిగిందన్నారు. అదే విధంగా లబ్దిదారుని వాటగా చెల్లించాల్సిన సొమ్మును బ్యాంకు రుణంగా ఇప్పించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ ప్రక్రియను అంతా గందరగోళం చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం టెండర్లు పిలిచి నిర్మాణానికి చేపట్టిన 4,54,706 గృహాలలో కేవలం 2,61,640 గృహాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టి మిగిలిన వాటిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ చేపట్టిన గృహాలను కూడా గత ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ఈ గృహాలలో దాదాపు 77 వేల గృహాలను తమ ప్రభుత్వమే పూర్తి చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు ఋణాలను తీసుకుని, ఆ సొమ్మును డైవర్టు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్ఫార్మింగ్ ఎస్సెట్లుగా మిగిలిపోయాయన్నారు. ఈ సమస్య నుండి బయట పడాలంటే రూ.102 కోట్లు చెల్లించాల్సి ఉంది, ఆ సొమ్మును ప్రభుత్వం చెల్లించేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెల్పారన్నారు. వీటిలో దాదాపు 1.18 లక్షల గృహా నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ 12 కల్లా పూర్తిచేసి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర రాజధాని అమరావతి జోన్-7, 10 లే అవుట్ల రోడ్ల నిర్మాణ పనులను రూ.2,723 కోట్లతో చేపట్టేందుకు సీఆర్డీఏ ఆమోదం తెల్పినట్లు మంత్రి తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధికై ఇప్పటి వరకూ రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. మిగిలిన అభివృద్ధి పనుల్లో కొన్నింటికి ఈ నెలాఖరు లోపు, మిగిలిన వాటికి వచ్చేనెలలోపు ఆమోదం తెల్పి, వచ్చే నెల 15 వ తేదీలోగా అన్ని పనులకు టెండర్లు పిలిసి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏ దేశానికైనా, రాష్ట్రానికి కైన ఒక రాజధాని తప్పని సరిగా ఉంటుందని, అదే విధంగా అంధ్రప్రదేశ్ కు అమరావతిని రాజధానిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి పర్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించిన భూములు అమ్మగా వచ్చే సొమ్ముతోనే అమరావతి అభివృద్ధికై తీసుకున్న రుణాలు తీర్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంలో ఎటువంట అపోహలకు తావులేదని, ఎవరు ఎటు వంటి విపర్యలు చేసిన ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు 2014-19 మధ్య కాలంలోనే తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పునర్విభజనలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన పలు కేంద్ర సంస్థలను సమానంగా అన్ని జిల్లాలకు కేటాయించడం జరిగిందన్నారు. విజయనగం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని, విశాఖ జిల్లాకు ఐఐఎం, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం / అనర్జీ ను, కాకినాడకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ను,




తాడేపల్లి గూడానికి నిట్ ను, మంగళగిరికి ఎయిమ్స్‌ను, విజయవాడకు నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, తిరుపతికి ఐఐటి, ఐజర్ లను, కర్నూలుకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ / మ్యాన్యుఫ్రాక్చరింగ్ సంస్థను, అనంతపురానికి సెంట్రల్ యూనివర్సిటీని కేటాయించడం జరిగిందన్నారు. ఇదే విధంగా విశాఖపట్నంలో టిసిఎస్, గుగూల్ వంటి సంస్థలతో పాటు గత ప్రభుత్వం తరమేసిన లూలూ గ్రూప్ ను మళ్లీ వెనక్కు తీసుకువస్తున్నామన్నారు. కర్నూలులో 350 ఎకరాల్లో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, రాయలసీమ జిల్లాల్లో మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుచున్నదన్నారు. అవకాశం ఉన్న చోటల్లా పోర్టులను అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పోర్టులు అభివృద్ధి అయ్యే ప్రతి చోటా అమరావతి తరహాలో ల్యాండ్ పూలింగ్ ద్వారా శాటిలైట్ సిటీలను అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

# సమభావంకు ఇల్లే పునాది కావాలి

**వేల ఏళ్ల నాటి మను సంస్కృతి భారతీయ సమాజాన్ని నేటికీ పీడిస్తూనే వుంది. 'స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త, కొడుకు సంరక్షణలోనే వుండాలని, వేధించి హింసించే భర్తను కూడా పూజించాలి' అనే పురుషాధిక్య భావజాలాన్ని నేడు కూడా చలామణీ చేసేందుకు మనువాదులు యత్నిస్తున్నారు. దానికి నిదర్శనమే నేటికీ కొనసాగుతోన్న లింగ వివక్ష.**

స్త్రీ పట్ల సమాజం ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తోందో తెలుపుతూ? 'నువ్వు ఆడదానివి, గీత దాటకూడని దానివి, మచ్చపడితే మాయని దానివి' అంటుందని చెబుతారు అబ్బూరి ఛాయాదేవి. ఈ మచ్చలు, గీతలు స్త్రీలకే గాని పురుషులకు లేవంటుందీ సమాజం. ఈ సమాజంలో అమ్మాయిలకు అడుగడుగునా అవరోధాలే.. వారి కదలికలపై ఎన్నో ఆంక్షలు, నిర్బంధాలు. పాప`బాబు, అమ్మాయి`అబ్బాయి, మహిళ`పురుషుడు అన్న ఈ పదాల మధ్య గీతలు చెరిపేసి, సమానం అని చెప్పాలనుకున్నా, పురుషాధిపత్య భావజాలం ఏదోఒక రూపంలో మొలకెత్తుతూనే వుంది. ఇంట్లో కనీసం ఒక్క మగపిల్లాడైనా వుండాలని కోరుకునే భావన బలంగా వేళ్లూనుకుని వుంది. అమ్మాయిలైతే పెళ్లి తర్వాత అత్తవారింటికి వెళ్లిపోతారు, అదే అబ్బాయిలైతే వృద్ధాప్యంలో తమను చూసుకుంటారని, అండగా వుంటారని తల్లిదండ్రులు భావిస్తుంటారు. కానీ, కొడుకు కంటే కూతురే నయమని అనుభవం చెబుతోంది. సమాజం అన్ని రంగాల్లోనూ మారుతున్నా అమ్మాయిలు` అబ్బాయిల పెంపకం విషయంలో మాత్రం పెద్దగా మారలేదు. కుటుంబానికి స్త్రీ పురుషుల ఇద్దరి అవసరం ఉంటుంది. బండికి రెండు చక్రాల వంటి వారు. కానీ సమాజం వారిని వేరు చేసి చూస్తె?ంది. ఈ తరహా విభజన ప్రాథమిక పాఠ్యాంశాల నుంచి సాహిత్యం వరకూ, సీరియళ్ల నుంచి సినిమాల వరకూ అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం చూస్తూనే వున్నాం. విద్యలోనూ వివక్షతే. మగపిల్లలను బయట చదువులకు పంపించే తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపడానికి సంకోచిస్తారు. ఎవరో ఒకరినే చదివించాల్సిన పరిస్థితివుంటే అబ్బాయిలకే ప్రాధాన్యతనిస్తారు. పిల్లల పుట్టుక దగ్గర నుంచి పెంపకం వరకూ ఈ వివక్ష అడుగడుగునా కొనసాగుతూనే వుంది. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే పిండ దశలోనే అంతమొందిస్తున్నారు. 'జనాభా లెక్కల్లో స్త్రీలకంటే పురుషుల సంఖ్యే ఎక్కువ' అని కేంద్ర ప్రభుత్వం గత వందేళ్లుగా నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా పురుషాధిపత్య భావజాల ఫలితమే.

**స్త్రీలను మగవారు తక్కువ చేసి చూడటం ఇంటి నుంచే మొదలవుతుంది.**

కాబట్టి ముందు తల్లులు మారాలి. అమ్మాయిల పట్ల కఠినత్వం కాకుండా, మార్ధవం అబ్బాయిల్లో జీర్ణించుకునేలా పెంచడం తల్లిదండ్రుల బాధ్యత. అమ్మాయి, అబ్బాయి సమానమేనన్న భావన ఇంటి నుంచి, చిన్న వయసు నుంచే మొదలవ్వాలి. అది తల్లిదండ్రుల బాధ్యత. ఇంటర్నెట్ యుగంలో సోషల్‌మీడియా, ఏఐ వంటి మాధ్యమాలు అందుబాటులో వున్న నేపథ్యంలో టీనేజ్ పిల్లల భావోద్వేగాలను నిశితంగా గమనిస్తుండాలి. ఒకవైపు కార్పొరేటీరణ, మరోవైపు మనువాదం నేర్పిన సనాతన ధర్మం పురుష మెదళ్లలో చెత్తలా పేరుకుపోతోంది. ఈ చెత్తను తొలగించే బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులది, పాఠశాలలో ఉపాధ్యాయులది. ఇంట్లో తల్లిని, చెల్లినీ గౌరవించడం నేర్పాలి. బయటి స్త్రీలకు కూడా అంతే గౌరవ మర్యాదలివ్వాలి. పాఠ్యాంశాల్లోనూ అమ్మాయి`అబ్బాయి సమానమన్న భావన పాదుకొల్పాలి. ఆ దిశగా అబ్బాయిలను పెంచాలి. వారి మానసిక వికాసానికి తోడ్పడాలి. వంట చేయడం, ఇల్లు తుడవడం వంటివి కేవలం అమ్మాయిల పని మాత్రమే కాదు, అబ్బాయిలూ నేర్వాలన్న విజ్ఞత తల్లిదండ్రులే నేర్పాలి. ఇంటి పనంటే ఇంతులది కాదని చెప్పాలి. అమ్మాయిలతో పాటు అబ్బాయికీ అంట్లు తోమడం అలవాటు చేయాలి. అబ్బాయిల పెంపకంలో ఈ తరహా మార్పు అత్యవసరం.



# ప్రమాదంలో వివాహ వ్యవస్థ !

సంపాదకీయం

మానవ సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని తెలిపింది. తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతు న్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటు న్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దం లోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

# డ్యామిట్.. కథ అడ్డం తిరిగింది!

**తెలంగాణలో ఇకపై ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవు. సినిమా టికెట్ల ధరలూ పెంచేది లేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ఈ ప్రకటన ఎందుకు చేశారో కూడా తెలిసిందే. ఇప్పుడు ఈ అంశమే తెలుగు రాష్ట్రాలలో హట్ టాపిక్ గా మారింది.**






అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటన.. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్.. తరువాత సినీ స్టార్ల ఇళ్లపై దాడులు ఇటు ఇండస్ట్రీలో, అటు జనంలో కూడా చర్చనీయంగా మారాచి. టికెట్ రేట్లు పెంచేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన పుష్ప2 సినిమాకు ఏ ప్రభుత్వమూ ఇవ్వని విధంగా తెలంగాణ సర్కారు టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చింది. అంతేకాదు, విడుదలకు ముందు రోజు అంటే డిసెంబరు 4న పెయిడ్ ప్రీమియర్ షోలకూ అనుమతి ఇచ్చింది. సదరు షోకు టికెట్ ధరకు అదనంగా రూ.800 పెంచుకునేలా వెసులుబాటు కల్పించింది. దీంతో సాధారణ థియేటర్‌లో టికెట్ ధర రూ.1000 దాటిపోగా, మల్టీప్లెక్స్‌లలో పన్నులతో కలిపి రూ.1200లకు పైనే అయింది. అలాగే, విడుదలైన రోజు నుంచి నాలుగు రోజులు ఒక్కో టికెట్ ధర దాదాపు రూ.500 వరకూ ఉంది. దీంతో 'పుష్ప2' భారీగా వసూళ్లు రాబట్టింది. తొలి రోజు అత్యధికంగా రూ.294 కోట్లు వసూలు చేసి చరిత్ర సృష్టించింది. ఇప్పటికే రూ.1500 కోట్లకు పైగా వసూలు చేసిందని అంటున్నారు. ఇక్కడి వరకూ బాగానే ఉంది. తరువాతే డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగానే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు కూడా వచ్చారు. ఈ ఘటనపై ప్రతి పక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయటం, అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు ఆయన ఇంటికి సినీతారలు క్యూ కట్టడం వంటి ఘటనలపైనా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలోనే అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటన, తదనంతర పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. థియేటర్ వద్ద జరిగిన విషాదకర ఘటన విషయంలో అల్లు అర్జున్ సహా, సినీ ప్రముఖులు కనీసం మానవీయ కోణంలోనూ స్పందించలేదని అన్నారు. సామాన్యుల ప్రాణాలు పోతున్నా సరే ప్రత్యేక సదుపాయాలు కల్పించాలంటే మాత్రం కుదరదని స్పష్టంచేశారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ విషయాన్నే ధ్రువీకరించారు. దీంతో రాబోయే సంక్రాంతి సినిమాలపై ప్రభుత్వ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది. సంక్రాంతికి వినోదాల విందును పంచడానికి పలు చిత్రాలు రెడీ అయ్యాయి.

**ఈ ముగ్గుల పండగకు మొదటగా ప్రేక్షకులను పలకరించే చిత్రం 'గేమ్ ఛేంజర్'. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జనవరి 10న విడుదల కానుంది.**

దాదాపు రూ.450 కోట్ల భారీ బ్జడెట్‌తో దిల్‌రాజు ఈ మూవీని నిర్మించారు. 'పుష్ప2'కు ఇచ్చినట్లే స్పెషల్ ప్రీమియర్‌కు అనుమతి లభిస్తుందని, టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకు అనుమతి వస్తుందని చిత్ర బృందం అందుకు తగిన ఏర్పాట్లకు సిద్ధమవుతూ వస్తోంది. 'పుష్ప2'ను దాటేలా వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని అంచనాలు కూడా వేశారు. అయితే, ఇప్పుడు తెలంగాణ సర్కారు ప్రకటనతో 'గేమ్ ఛేంజర్' వసూళ్లు తారుమారయ్యే పరిస్థితి నెలకొంది. బెనిఫిట్ షోల సంగతి పక్కన పెడితే, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని ప్రభుత్వం చెప్పడం ఒకరకంగా షాక్ ఇచ్చినట్లే. మరోవైపు అటు సీఎం ప్రకటన, ఇటు అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌తో ఈ అంశం మరింత హీటెక్కింది. ఈ పరిస్థితుల్లో టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చే అవకాశం లేనట్లే. 'గేమ్ ఛేంజర్'తో పాటు ఈ సంక్రాంతి బరిలోకి దిగనున్న మరో మూవీ 'డాకూ మహారాజ్'. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ మూవీ టికెట్ ధరల పెంపునకు కూడా అవకాశం ఉంటుందని భావించారు. తాజా నిర్ణయంతో వసూళ్లు ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం లేదంటున్నారు. బాలకృష్ణ గత చిత్రం 'భగవంత్ కేసరి' ఫుల్ రన్‌లో దాదాపు రూ.130 కోట్లు వసూలు చేసింది అప్పుడు టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు ఉన్నాయి. ఇప్పుడు అవేవీ లేకుండా ఆ మార్కును అందుకోవడం కష్టంగా కనిపిస్తోంది. వీటితో పాటు వస్తున్న మరో మీడియం బ్జడెట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది మాస్ మూవీ కాదు. పక్కా కుటుంబ ప్రేక్షకులే లక్ష్యంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇది రాబోతోంది. ప్రీమియర్, బెనిఫిట్ షోలు లేకపోయినా, టికెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు ఉంటుందని భావించారు. ఈ మూవీకి కూడా దిల్‌రాజు నిర్మాత కావడం విశేషం. ప్రభుత్వం నిర్ణయంతో దీనిపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లెక్కలు తారుమారు చేయనున్న ప్రభుత్వం నిర్ణయంపై సినీ పెద్దలు ఎలా స్పందిస్తారో చూడాలి. మరోవైపు తెలంగాణ సర్కారు బాటలోనే ఏపీ ప్రభుత్వం నడుస్తుందా? సంక్రాంతి సినిమాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశం ఆసక్తిని రేపుతోంది.

## మంచు గుప్పిట్లో జమ్ముకశ్మీర్

### అత్యంత కనిష్టస్థాయికి ఉష్ణోగ్రతలు


భూతల స్వర్గం జమ్ముకశ్మీర్ మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీంతో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు.జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కశ్మీర్ వ్యాలీలో కనిష్ట ఉష్ణోగ్రతలు మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. అందాల శ్రీనగర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ 4.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. అనంత్‌నాగ్‌లో మైనస్ 10.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ మేర స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత డిసెంబర్ 26 వరకు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఏకాంత ప్రాంతాల్లో చలిగాలులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడిరచింది.

# సహనాన్ని కోల్పోయా..క్షమించండి

**జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్**

హైదరాబాద్ :

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ ఖడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను




వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

# శ్రీశైలం క్షేత్రంలో అన్యమత ప్రచారం నిషేధం

## అలా చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హం

నంద్యాల :

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటి మాత్రమే కాదు అష్టాదశ అమ్మవారి ఆలయాల్లో ఒకటి అయిన శ్రీశైలం మహాక్షేత్రంలో ఇకపై అన్యమత ప్రచారం చేయకుండా ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శివయ్య ఇక్కడ మల్లికార్జునుడుగా అమ్మవారు భ్రమరాంబగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆదిదంపతుల దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల్లోమాత్రమే కాదు దేశంలో అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తాయి. తాజాగా శ్రీశైలం మహా క్షేత్రంలో దేవాదాయ శాఖ సరికొత్త నిబంధనలను తీసుకొచ్చి,. సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధనలను అనుసరించి శ్రీశైలక్షేత్ర పరిధిలో అన్యమత ప్రచారం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలు, అన్యమతచిహ్నాలు ప్రదర్శించడం పూర్తిగా నిషేధం విధించారు. ఈ విషయాన్ని శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలం ఈఓ మాట్లాడుతూ అన్యమత సూక్తులను, చిహ్నాలను, భోదనలను, అన్యమతానికి సంబంధించిన ఫోటోలు కలిగిఉన్న వాహనాలు కూడా క్షేత్ర పరిధిలోకి అనుమతించబడవని పేర్కొన్నారు. శ్రీశైల క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ అన్యమత ప్రచారాలకు, అన్యమత కార్యక్రమాలకు సహకరించడం కూడా చట్టం ప్రకారం శిక్షార్హమే అని అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలు పాటించాలని సూచించారు. అయితే నిబంధనలు ఉల్లంఘించిన విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకొనబడతాయని ఈఓ హెచ్చరించారు.



# ఖమ్మానికే మణిహారం తీగల వంతెన

- కొత్త ఏడాదిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి
- అన్ని డివైడర్స్ వంతెనలు ఆధునికరించాలి
- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** ఖమ్మం నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెన ఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా తుది హంగుల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అండ్ బి శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ అశోక బిల్డకన్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మున్నేరు తీగల వంతెన అద్భుతమైన ఆకర్షణతో ఖమ్మానికి ల్యాండ్ మార్క్ కాబోతోందన్నారు. డిసెంబర్ 31 లోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో అబ్బురపరిచే విధంగా నిర్మించిన తీగల వంతెనను కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో పాటు ఖమ్మం అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జనవరిలో అట్టహాసంగా ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని నిర్వహించేలా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం నగరంలోని సూర్యాపేట అశ్వరావుపేట ప్రధాన రహదారిలో 57/150 –58/400 రహదారిపై ఈ తీగల వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహారాష్ట్ర నాసిక్ చెందిన ఎంఎస్ అశోక బిల్డకన్ సంస్థ 180.00 కోట్లతో ఈ బ్రిడ్జిని 24 నెలల కాలంలో శరవేగంగా నిర్మిస్తుందని మంత్రి కితాబు ఇచ్చారు. మొత్తం 16 ఫౌండేషనల్లో 12 ఫౌండేషన్లు పిఆర్ మరియు బెడ్ బాక్సులతో సహా పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. స్లాబ్ సెగ్మెంట్స్ నిర్మాణం పూర్తయ్యాయని మిగిలిన పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ని దారిమళ్లించేందుకు డైవర్షన్ రోడ్డును పాత వంతెనకు సమాంతరంగా నిర్మాణం చేపడుతున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు.





డైవర్షన్ రోడ్డు పాత కాజ్ వే ని తారు రోడ్డు నిర్మించాలని మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పాత వంతెనను వాడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలోని బైపాస్ రోడ్ లో గల ఆర్ అండ్ బి బ్రిడ్జ్, ప్రకాష్ నగర్ లోని వంతెన మరమ్మత్తులతో పాటు అన్ని వంతెనల మరమ్మత్తులు శరవేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్స్ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే చిన్న పరిమాణంలో ఉన్న డివైడర్స్ను పోలీస్ శాఖ సహకారంతో నిర్మించాలన్నారు. అన్ని వంతెనలు ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రశాంతమైన ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్లు డా.పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,



డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల కల సాకారం

- ఎమ్మెల్యే రామదాసు నాయక్

**వైరా, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల కల సహకారం అయితుంది. 10 ఏళ్ల కేసీఆర్ పరిపాలనలో పేదలు ఇళ్ళు లేక అనేక ఇబ్బందులు పడినారు. కెసిఆర్ రాక్షస పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజలు విముక్తి పొంది. ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు పేదల చిరకాల స్వప్నం ఈరోజు నుంచి నెరవేరబోతుంది.. దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ లను నిర్మిస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ మోడల్ హౌసింగ్ చూసే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం ఇళ్లను నిర్మించుకోవాలని ఈ మోడల్ హౌస్ యొక్క ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి ఒక ఇంటి నిర్మాణం ఉంటుందని ఆ ఇంటి నిర్మాణం మీ అనుకూలంగా ఆ బడ్జెట్లో పూర్తయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాల రూపొందించి ఈరోజు మోడల్ హౌస్ ను స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు నిర్మించడం జరుగుతుంది. దాన్ని ప్రజలు సందర్శించే ఆ యొక్క మోడల్ ను మీ చిరకాల స్వప్నమైన ఇంటి కలను నెరవేర్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా



రాజాశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దొడ్డ పుల్లయ్య టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు బోళ్ళ గంగారావు వైరా నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు పణితి శ్రీను మల్లు రామకృష్ణ కన్నెగంటి హుస్సేన్ దర్న రాజశేఖర్ ఏదునూరు శ్రీను ఇటుకల మురళి పఠాన్ జాన్ ఇతరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామదాసు నాయక్



**వైరా, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** స్థానిక కామి శెట్టి కళ్యాణ మండపంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై ప్రసంగించారు. క్రైస్తవులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటులో సహకరించారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మంత్రులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కలు పక్షాన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల పట్ల ఎంతో విశ్వాసం కలిగి ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో తాసిల్దార్ శ్రీనివాసరావు బొర్రా రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు ఎదునూరి సీతారాములు సూతకాని జైపాల్ పాస్టర్ యోహాన్ పనితి శీను ధర్నా రాజశేఖర్ పమ్మీ అశోక్ దొడ్డ పుల్లయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు



**ఖమ్మం, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** ఖమ్మం రఘునాథపాలెం మండలం పరిధిలోని దైవజనులందరి సహకారముతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ విందు వేడుకలలో తహసీల్దార్ కార్యాలయం రఘునాథపాలెం నుండి తహసీల్దార్ జి.లూథర్ విల్సన్ , నాయబ్ తహసీల్దార్ కె.మురళిదర్ , గిర్దవర్ ఎల్.ప్రవీణ్ , సర్వేయర్ డి.శివ తదితరులు పాల్గొన్నారు . తెలంగాణ గవర్నమెంట్ క్రైస్తవులను ప్రేమించి రఘునాథపాలెం మండల పాస్టర్ ఫెలోషిప్ ను గౌరవిం పీస్ట్ ప్రోగ్రాంను మండల తహసిల్దారి సమక్షంలో వి వెంకటాయపాలెం శిలోహు ప్రేయర్ మందిరం నందు పీస్ట్ కమిటీ అధ్యక్షతన వాక్యోపదేశకులు ఎం తిమోతి , మాసేన ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు , చైర్మన్ వెగ్గలం ఇమ్మానుయేలు , ప్రెసిడెంట్ బోడ దానియేలు , వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జగన్ అంతోటి , గౌరవ అధ్యక్షుడు నల్లగట్ల లాజరు , సెక్రటరీ కూరపాటి సామ్యూల్ , రఘునాథపాలెం మండల పార్టీ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లింగాల జయరాజు , చైర్మన్ నందిపాటి అభిషేక్ , జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ , ట్రెజరర్ జయరాజ్ , వైస్ ప్రెసిడెంట్ పల్లె పొంగు ప్రశాంత్ మరియు కమిటీ వారి సహకారంతో జరిగినది.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి ఈ దేశ ప్రజలకి క్షమాపణ చెప్పాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వర్గ సంఘం భవనంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ దేశంలో లౌకికత్వాన్ని రక్షించాలని అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కి సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు, రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హి మామ్, శీలం వీరబాబు, సోమ వరపు సుధీర్, నాయిని నరసింహారావు, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మద్ది సత్యం, ఎర్ర మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాలాలపై అక్రమ కట్టడాలు

- చోద్యం చూస్తున్న అధికారులు



**అల్వాల్, డిసెంబర్ 23( నినాదం న్యూస్) :** ఓల్డ్ అల్వాల్ దుర్గా వైన్స్ పక్కన నాలా స్థలము కబ్జా చేసి బీరువా షాపు పెట్టి వ్యాపారం సాగిస్తున్నారు. వెంకటాపురం 135 డివిజన్ పరిధి భూదేవి నగర్ మెయిన్ రోడ్ నాల స్థలము కబ్జా చేసి టిఫిన్ సెంటర్ పెట్టి వ్యాపారం సాగిస్తున్నారు. ఈస్ట్ వెంకటాపురం లో నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టి దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారు. వేస్ట్ వెంకటాపురం ప్రధాన రహదారి పక్కన నాలాకు ఆనుకొని నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడ్డప్పుడు నాళాలు నిండి వరద నీరు ఇళ్లలోకి చేరుతున్న విషయం అధికారులు తెలిసి కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు, వర్షాలు పడి వరదలు వచ్చినప్పుడు ఆదరా బాదర చేస్తారు కానీ నాళాలను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**మణుగూరు, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని సింగరేణి క్యాలరీస్ యాజమాన్యం భద్రాద్రి స్టేడియంలో విద్యుత్ దీపాలతో అలంకరించింది. వేడుకలను పురస్కరించుకుని సింగరేణి ఇన్చార్జి జిఎం వెంకటరామారావు సింగరేణి పథకాన్ని ఎగురవేసే ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ సారథ్యంలో సంస్థ ఎంతగానో అభివృద్ధి చెందిందని జాతీయ అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో అవార్డులు కూడా సాధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి రంగంలో విద్యుత్ ఉత్పాదక రంగంలో సత్తా చాటిందని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ పురోగతి తో పాటు కార్మికుల సౌకర్యం కోసం సి ఎస్ ఆర్ నిధులతో మణుగూరు ప్రాంతం అభివృద్ధి చేయటం జరిగిందని ఆయన అన్నారు. అలాగే సంస్థలో రక్షణ రంగంలో అనేక శిక్షణ శిబిరాలు నిర్వహించి సిబ్బందికి తరిఫీ ట్రైనింగ్ ఇస్తున్నామని, అలాగే రక్షణ పర్యావరణ పరిరక్షణ విభాగాలలో అనేక జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సొంతం చేసుకోవడం జరిగిందని అని పేర్కొన్నారు. మణుగూరు సింగరేణి కాలేజీ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మణుగూరు ఏరియా జిఎం సతీమణి సేవా అధ్యక్షురాలు శ్రీమతి దుర్గం సుమతి రామచందర్ డీజీఎం పర్సనల్ రమేష్ భద్రాద్రి స్టేడియం అలంకరించిన డిపార్ట్మెంటల్ స్టోర్స్ మైన్స్ ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ స్టోర్స్ మైన్స్ రిస్క్ టీం స్టాల్స్ ను సింగరేణి సేవా సమితి భరోసా వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సేవా సమితి అధ్యక్షురాలు సుమతి సందర్శించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మేరీకుమారి రాంగోపాల్ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సమస్యలపై ఎంపీకి వినతిపత్రం అందజేత



**మణుగూరు, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** మణుగూరు పట్టణంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలపై జిల్లా కాంగ్రెస్ మాజీ నాయకులు గురుజాల గోపి సోమవారం స్థానిక ఎంపీ బలరాం నాయక్ కి వినతిపత్రం సమర్పించారు. ములుగు జిల్లాలో పర్యటిస్తున్న ఎంపీ బలరాం నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న కార్యక్రమలు పాల్గొన్నా గురజాల గోపి ఎంపీకి వినతిపత్రం సమర్పించారు. మణుగూరు సబ్ డివిజన్లో మణుగూరు పినపాక కరకగూడెం అశ్వాపురం బూర్గంపాడు మండలం లో ఉన్న సమస్యలపై ఆయనకు వివరించారు. వెంటనే స్పందించిన ఎంపీ బలరాం నాయక్ మణుగూరు సబ్ డివిజన్లో త్వరలో పర్యటిస్తానని అన్ని సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తూ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో ఉన్న సమస్యలు మంచినీటి సౌకర్యం లేక అనేక గ్రామాలు ఇబ్బంది పడుతున్నట్లు ఆయన వినతిపత్రంలో వివరించారు. త్వరలో సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి ఎంపీ నిధుల నుంచి కేటాయించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు ఆయన తెలిపారు. సారపాక నుంచి ఎటునాగారి వరకు ఫోర్ లైన్ రోడ్లు మంజూరు చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు గోపి తెలిపారు. అలాగే భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఉన్న భూ నిర్వాసితుల సమస్యలు ఉద్యోగాలు కేటాయింపులు వివక్ష తదితరు విషయాలు ఆయనకి వివరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి



**ఖమ్మం, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు. ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుభాషాకోవిధుడు, స్వర్గీయ పి.వి నరసింహారావు

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం లక్నేపెల్లి గ్రామం లో పుట్టిన బిడ్డగా భారత దేశాన్ని పరిపాలించడంతో పాటూ మన ప్రాంతాన్ని దేశ స్థాయిలో పరిచయం చేసిన పీవీ గారి కీర్తి ఎప్పటికీ చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు 20 వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని, మన తెలంగాణా ప్రజలు గర్వించదగ్గ మహనీయుడు, బహుభాషాకోవిదుడు పీవీ నరసింహారావు అన్నారు.తనదైన ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి బాటలు వేసిన తీరు, రాజకీయాల్లో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన తత్వం, పాత్రికేయం, సాహిత్య పరిజ్ఞానం ఇలా భిన్న రంగాలపై తనదైన ముద్రవేసిన పీవీ నరసింహారావు జీవితం, వారు చూపిన తెగువ.. నేటి తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు మండల నాయకులు పివి ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం



**మంగపేట, డిసెంబర్ 23 ( నినాదం న్యూస్ ) :** ములుగు, భూపాలపల్లి జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్వర్యంలో మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిం చారు. వినియోగదారుల హక్కులపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ మన అవసరాల నిమిత్తం డబ్బులు చెల్లించి అనేక వస్తువులను, సేవలను పొందుతామన్నారు. సరియైన ధరకు సమానమైన విలువ కలిగిన వస్తువు కానీ, సేవను కానీ పొందాలని అలా కాకుండా వస్తువులలో నకిలీ వస్తువులు, లోపభూయిష్ఠ సేవలు వినియోగదారులు ఎదుర్కొన్నప్పుడు న్యాయం పొందుటకు ఫిర్యాదు చేసే అవకాశం చట్టబద్ధత కలిగిందన్నారు. గతంలో వినియోగ దారుల ఫోరంల స్థానంలో వినియోగదారుల కమీషన్లు ఏర్పడ్డాయని 2019 నూతన వినియోగదారుల హక్కుల చట్టం వినియోగదారులకు అనేక వెసులుబాటు కలిగించిందని, వస్తువుల ఎంపికలో, అసలు, నకిలీ, నాణ్యత విషయాలలో రాజీ పడకుండా సరియైన ధర చెల్లించి, అందుకు సమానమైన నాణ్యత గల వస్తువులను కొనుగోలు చేసుకోవాలని, ఏవైనా నాణ్యతా లోపాలు, సేవా లోపాలు, అసౌకర్యాలు కలిగినట్లైతే వినియోగదారుల కమీషన్ కు ఫిర్యాదు చేసి నష్ట పరిహారం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, భూపాలపల్లి జిల్లా వినియోగదారుల మానిటరింగ్ సభ్యులు ఇప్పలపల్లి రమేష్, కమలాపురం హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, ఉపాధ్యాయులు, కాసర్ల రమేష్, సిహెచ్.రాజేశ్వర్ రావు, వేణు మాధవరెడ్డి, డి.నరసింగరావు, లావణ్య, భూలక్ష్మి, మౌలాలి , విధ్యార్ధినీ, విధ్యార్ధులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడు

### - విద్యార్థినిలపై ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన

### - ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన విద్యార్థినిల తల్లిదండ్రులు



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 23(నినాదం న్యూస్ ):** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న తీరు మహబూబాద్ జిల్లా సీరోల్ మండల కేంద్రంలోని సక్రం నాయక్ తండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ధరంసోత్ శ్రీను విద్యార్థినులకు మొబైల్ ఫోన్ లో నీలి చిత్రాలు చూపిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో విసిగిపోయిన విద్యార్థినులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు.కనివిని ఎరుగని చిన్న పిల్లల పట్ల ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరును చూసి ఆగ్రహానికి లోనైనా విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి విద్యాధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుడి వ్యవహారాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా విద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ విషయాన్ని జిల్లా సంక్షేమ శాఖ (డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) బాలరక్ష భవన్ మహబూబాద్ జిల్లా వారిని ఎంక్వైరీ కమిటీ వేసి సమగ్ర విచారణకు నియమించడం జరిగింది.

## జాకారం గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆక్రమణకు గురవుతున్న జాకారం గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమనదారుల నుంచి కాపాడాలని ఎం సీపీఐయూ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ములుగు జిల్లా జాకారం గ్రామపంచాయతీ స్థలాన్ని వారు సందర్శించారు. ఈ సందర్బంగా పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ జాకారం గ్రామపంచాయతీ స్థలం ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకుని సొంత ఆస్తిగా నిర్మాణాలు చేయడంతో ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు.ఈ స్థలం హైవే రోడ్డు ఆనుకొని ఉండటంతో పంచాయతీ ఆదాయ వనరులను కోల్పోతుందని, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో షెడ్లు నిర్మాణం చేసి శాశ్వతంగా ఆదాయం సమకూర్చుకోవచ్చని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఏ రకమైన ఆదాయ వనరులు లేనందున ఈ స్థలం ప్రాముఖ్యత కలిగిందని, పంచాయతీ స్థలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందన్నారు. మాజీ సర్పంచి రమేష్, మాజీ ఉపసర్పంచ్ చిన్న మల్లయ్య మాడిశెట్టి గ్రీవెన్స్ లో దరఖాస్తు పెట్టారని, గ్రామ ప్రజలు మద్దతుగా నిలబడి స్థలం కాపాడుకోవాలని అన్నారు. స్పెషల్ అధికారుల పాలనలో ఆక్రమణ గురి అవుతుంటే గ్రామ అభివృద్ధి కమిటీ యూత్ కమిటీలు మౌనంగా ఉండడం సరికాదన్నారు.ప్రభుత్వం సంబంధిత అధికారులు విచారణ చేసి అక్రమణదారుల నుండి స్థలం కాపాడాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, సభ్యులు రాస రాజన్న, మాదాసాదిరెడ్డి, నునావత్ చంద్రు నాయక్, సార సాంబయ్య, కోట సాంబయ్య, పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో పైకి ఎదగాలి

- దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** వైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో పైకి ఎదగాలనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులుగా ఉంటారన్నారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యంతో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను, సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం దివ్యాంగుల క్రీడల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను మంత్రి సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ , సంపత్ రావు , ఆర్డీఓ వెంకటేష్, డిడబ్ల్యూఓ శిరీష, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, సంఘం రాష్ట్ర జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, మహిళా సాధికారత కేంద్రం డీఎంసీ రమాదేవి, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సఖి కేంద్రం సీఏ లావణ్య, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, జిల్లాలోని దివ్యాంగులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి....మంత్రి సీతక్క**

ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు. దేశానికి ప్రధానమంత్రిగా కొనసాగిన మన రాష్ట్ర తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు సైతం ఏసుక్రీస్తును కొనియాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడడంలో అనేక చర్యలు తీసుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే ప్రతి ఒక్కరు నచ్చిన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. హిందువులు భగవద్గీత, క్రిష్టియన్ లు బైబిల్, ముస్లింలు ఖురాన్ లో పేర్కొన్న అంశాలను పాటిస్తారని, వారి వారి మతాలను గౌరవిస్తూ ముందుకు పోతున్న ప్రతి వ్యక్తి అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ముందుకు సాగుతూ సంక్షేమ ఫలాలను చేపడుతూ అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందోనని, రానున్న సంవత్సరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ , మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ విజయభాస్కర్, పాస్టర్లు సుదర్శన్ రావు, రవి ఐజయ్య, బి. పాల్, అశోక్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## గొందిగూడెంను నరసింహాసాగర్ జీపీలోనే కొనసాగించాలి



**మంగపేట, డిసెంబర్ 23 ( నినాదం న్యూస్ ) :** గొందిగూడెం గ్రామాన్ని నూతన ప్రతిపాదిత గ్రామ పంచాయతీ నరేందర్ రావుపేటలో విలీనం చేయకుండా నరసింహాసాగర్ గ్రామ పంచాయతీలోనే కొనసాగించాలని కోరుతూ సోమవారం మండలంలోని నరసింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొందిగూడెం గ్రామ ప్రజలు మంగపేట ఎంపిడిఓ బద్రుకు వినతి పత్రం అందజేశారు . మాజీ ఎంపీటీసీ ఎర్రావుల నరసమ్మ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయానికి తరలివచ్చిన గ్రామస్తులు గ్రామ పంచాయతీ మారడం వల్ల వారికి కలిగే ఇబ్బందులను వెల్లడిస్తూ ఎంపిడిఓకు వినతిపత్రం ఇచ్చారు. తమ గ్రామానికి నరేంద్రరావుపేట గ్రామం దూరంగా వుంటుందని, పింఛన్లు మొదలుకుని ప్రతి చిన్న అవసరానికి నరేంద్రరావుపేటకు వెళ్లాలంటే ఇబ్బందులు కలుగుతాయని ఎంపిడిఓ బద్రుకు వివరించారు . ఎప్పటి మాదిరిగానే తమ గ్రామాన్ని నరసింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిని విన్న ఎంపిడిఓ బద్రు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొందిగూడెంకు చెందిన చంద్రకళ , కుమారి, కె.లింగమ్మ, జి.లక్ష్మి, విజయ నిర్మల , డి.లక్ష్మినరసమ్మ, ఏ.అనసూర్య, ఏ.సంధ్య, సీ హెచ్ సరిత, ప్రియాంక, శ్రీలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి తెలియకుండా సిమెంట్ కంపెనీ ఎలా వస్తది?

- శీనుబాబుకు ఎస్సీ,ఎస్టీ భూముల దందా సరికాదు
- దళిత, గిరిజన భూములను తిరిగి అప్పగించాలి
- బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత



**జయశంకర్భూ భూపాలపల్లి బ్యూరో 23(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా చలామణి అవుతున్న మంత్రి శ్రీధర్ బాబుకు తెలియకుండా పలిమేలకు సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా వస్తుందని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత ప్రశ్నించారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపెనీలో వాటాల కోసం దళిత, గిరిజన భూములను లాక్కోవడం ఎంతవరకు సమంజసమని ఆమె దుయ్యబట్టారు. శ్రీధర్ బాబు మంత్రి అయితే తమ జీవితాల్లో మార్పు వస్తుందని ఆశించిన మారుమూల దళిత, గిరిజనుల భూములను లాక్కొని వారిని కూలీలుగా మార్చడమే మార్పా అని ఆమె ఎద్దేవా చేశారు. మంత్రికి నిజంగా దళిత, గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే తన అనుచరులతో దక్కన్ సిమెంట్ కంపెనీ పేరుమీద చేయించిన అక్రమ పట్టాలను రద్దు చేసి అందులో తరతరాలుగా సాగుచేసుకుంటున్న నిజమైన అర్హులైన దళిత, గిరిజన రైతుల పేరిట మార్పు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మహాదేవ్ పూర్ లో అగ్రనాయకునిగా చలామని అవుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐదు మండలాల కాంగ్రెస్ కు పెద్దదిక్కు అని చెప్పించుకుంటున్న కోట రాజబాబుకు అసైన్డ్ ల్యాండ్ ఏవిధంగా వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు. ఒకే ఇంట్లో తండ్రికి అస్సైన్డ్ ల్యాండ్ ఇస్తే కొడుక్కి ఇవ్వరనే నిబంధన ఉన్నా కోట తండ్రికి, కోటకు ఏవిధంగా అస్సైన్డ్ చేశారని ఆమె ప్రశ్నించారు. మరోవైపు అస్సైండ్ ల్యాండ్ అమ్మడం నేరమని తెలిసి సర్వే నంబర్ 600 లో మూడు గుంటల భూమిని ఏవిధంగా విక్రయించాడని, దానికి సమాధానం చెప్పడంతో పాటు అక్రమంగా పేదలకు చెందాల్సిన భూమిని పొందిన కోట తిరిగి పేదలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తాను బీసీ నాయకత్వాన్ని నమ్ముకుంటే బీసీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తనను నియోజకవర్గ స్థాయి నాయకురాలిని చేశాడని ఆమె తెలిపారు. అందుకు ఆమె పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మహాదేవ్ పూర్ మహిళా అధ్యక్షురాలు చిలుక సునీత, ఎలకేశ్వరం బీఆఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ “మార్గ” నిర్దేశకులు కీ.శే. పి.వి నరసింహారావు

- టివైజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు



**వరంగల్ డిసెంబరు 23 (నినాదం న్యూస్ ) :** ఘన చరిత్రలో తానో భాగమై తనకోసం చరిత్రనే మలుచుకున్న ప్రజ్ఞాశీలి, అనుక్షణం వెలుగులుపంచే ధ్రువతారగా వెలుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లోనే కాకుండా యావత్ భారతదేశ ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మహానేత మాజీ ప్రధాని భారతరత్న కీ.శే. పీ.వీ నరసింహారావు అని టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు అన్నారు. సోమవారం పీ. వీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీ. వీ ఘాట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జితేందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ ప్రధాని, భారతరత్న కీ.శే.పి.వి నరసింహారావు సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించిన మహానుభావుడన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడని స్మరించారు. అప్పట్లో దేశం ఆర్థిక సంక్షోభం దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీ. వీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ముద్దు బిడ్డగా కీర్తి గడించిన పీ. వీ చరిత్రలో తన కోసం ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న ఎంతో గొప్పవారు అని అన్నారు. భారతదేశ ప్రజల కోసం పీ. వీ కన్న కలలు నిజం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.టీఎస్ డ్రగ్ డైరెక్టర్ అమృత్ రావు ,టి వై జే ఫ్ వైస్ ప్రెసిడెంట్ జీవన్ , టి వై జే ఎఫ్ యూనియన్ జిల్లా మండలాల జర్నలిస్టులు పాల్గోన్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 16 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు ఓపిగ్గా విని, సంబధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పి పేర్కొన్నారు.

## తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్



**మంగపేట, డిసెంబర్ 23 ( నినాదం న్యూస్ ) :** ఆదివాసీ హక్కుల పోరాట సమితి( తుడుం దెబ్బ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కబ్బాక శ్రావణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య సోమవారం తెలిపారు. ఏటూరు నాగారం డివిజన్ కేంద్రంలోని గిరిజన భవన్ లో సోమవారం జరిగిన ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) 9వ రాష్ట్ర మహాసభల్లో కబ్బాక శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తూ నిర్విరామ కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన తుడుం దెబ్బ రాష్ట్ర, జాతీయ నాయకత్వానికి కబ్బాక శ్రావణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## మేడారం అడవుల్లో పులి సంచారం..!

### - పాదముద్రలను గుర్తించి ఫారెస్ట్ అధికారులు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** సంచలనాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా మారుతోంది. ఈ ఏడాది చివరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలను రేపుతోంది. ఇటీవలి కాలంలో ఎన్‌కౌంటర్, హత్యలు, భూకంపం, ఎస్ఐ ఆత్మహత్యలాంటి సంఘటనలు జరుగగా తాజాగా మేడారం అడవుల్లో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. మేడారం సమీపంలోని లవ్వాలలో పులి కదలికలను ఆదివాసీలు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి పులి పాదముద్రలను గుర్తించారు.గత రెండు మూడురోజులుగా ఈ అటవీ ప్రాంతంలోనే పులి సంచారం చేస్తుందని స్థానికులు చెబుతు న్నారు. కాగా లవ్వాల, కొడిశాల, లింగాల గ్రామాల ప్రజలు అడవుల్లోకి వెళ్లవద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వద్దు

### -జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి, ప్రజలు అందచేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 32 దరఖాస్తులను పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్వభావంపై దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించాలని, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు..
- మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి డిసెంబర్ 23( నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి సేవలో గుండం బాలాజీ



**అల్వాల్, డిసెంబర్ 23( నినాదం న్యూస్):** టెంపుల్ ఆల్వాల్ లోని వెలిసిన శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం హోమం పల్లకి సేవ శ్రీ స్వామి వారిని ఊరేగించారు. పరంకుశ మాధవాచార్యులు, కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజల్ని తప్పుతోవ పట్టిస్తున్న రేవంత్ సర్కార్

- ఇంటింటికి నల్ల నీరు అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- రిజర్వాయర్లను పరిశీలించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో నిర్మితమైన మూడు రిజర్వాయర్లను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మంచినీటి కష్టాలు తొలగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు మంచినీరు ఇచ్చేంతవరకు ఓటు అడగనని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి ఇంటికి నల్ల నీరు అందించడం జరిగిందని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో ఏం జరుగుతుంది అది ప్రజలే నిర్ణయించాలని ఎలాంటి అవగాహన లేకుండా ఏ రంగం పైన సరైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని హస్తవ్యస్తంగా చేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు ఏమన్న ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులు మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**మహేశ్వరం, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్,డాక్టర్ భావన, గారు ప్రారంభించి స్వయంగా 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్పుల దశరథ్ నాయక్, చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా గారు మాజీ సర్పంచ్ వెంకోబ, లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ... మా గ్రామం మరియు చుట్టుపక్కల ఉన్న తాండల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం చాలా ఉపయోగం అలాగే మా కడ్తాల్ మండలంలో ప్రభుత్వ దవాఖాన లేక ప్రజలు,పేదవారు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ట్రస్ట్ ల ద్వారా ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులు అదృష్టంగా భవిస్తూ ఉప్పల వెంకటేష్ గారూ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులు,మహిళలు, యువకులు, ఉప్పల వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదయ్య,మహేష్,మైలారం రాజు,అర్జున్,బుచ్చిబాబు, వగ్గు మహేష్,సూరిగిమల్ల శేఖర్,తుడుం శ్రీశైలం,ఈరయ్య,శ్రీను,వెంకటయ్య,వడ్డే విరయ్య,నరేందర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం
- గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు
- అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ
- క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు




**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు తో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. గతంలో పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు.ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు , ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర మహత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్







- టివిఆర్ విద్యాసంస్థల ఎండి వంశీకృష్ణారెడ్డి
- టివిఆర్ విద్యాసంస్థలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టి వి ఆర్ మోడల్ హైస్కూల్లో 13 వ జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రత్యేకంగా తయారు చేసే నమూనాలను ప్రదర్శించారు. "శ్రీనివాస రామానుజన్" 125 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆనాటి భారతప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ గణితదినోత్సవంగా ప్రకటించారు. నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం రామానుజన్ జన్మదిన రోజున జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా టి వి ఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణా రెడ్డి మాట్లాడుతు రామానుజన్ ప్రపంచంలో చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. కఠినమైన గణిత శాస్త్రమును అందరికీ అర్థమయ్యే రీతిలో సులభ పద్ధతిలో అవగాహన చేసుకునే విధానాలను రూపొందించి గణిత శాస్త్రవేత్తగా శ్రీనివాస రామానుజన్ ప్రఖ్యాతిగాంచారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత ముఖ్య భూమిక పోషించే గణిత శాస్త్ర మెలుకులతో సాంఖ్యక శాస్త్రం పై పట్టు సాధించి యావత్ ప్రపంచానికి గణితం శాస్త్ర గొప్పతనాన్ని చాటిన గొప్ప మహానుభావుడు. శ్రీనివాస రామానుజన్ వ్రాసిన కొన్ని ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు అని ప్రముఖ గణిత శాస్త్ర నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రామానుజన్ న్ను విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని గణితంశాస్త్రంలో నిష్ణాదులు కావాలని అందుకు గణిత శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. చిన్నారులు గణితశాస్త్ర నమూనాలను తయారుచేసి ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు" గణిత శాస్త్ర గొప్పతనం "రామానుజన్ జీవిత చరిత్ర"పై వ్రాత పరీక్ష నిర్వహించి వీరిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సిపిఐ వంద వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**మహేశ్వరం, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 వసంతాల ఉత్సవాల గోడపత్రికను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు దేవేంద్ర గౌడ్, రమేష్ దార బ్రహ్మాచారి , ఎన్ యాదగిరి,సత్తయ్య, రామచంద్రయ్య, రాములు, టీ.చంద్రయ్య, ఐల యాదయ్య ముత్యాలు, రత్నమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు ఇస్తాం

- మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ కుందుకూరు మండలం మీరాన్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులు కె ఎల్ ఆర్ ను కలిశారు. 112 సర్వేనంబర్ లో 844 ఎకరాల భూమిని టి జి ఐ ఐ సి తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్నగారు మాట్లాడుతూ... అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మధన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోడ బాల్ రాజ్, పీ.శంకర్, జంగయ్య, డి.విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం ఆలోచించాలి

- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర
- ట్రపస, శ్రీ ఆద్య అకాడమీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్)** విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలను సాగించాలని ప్రముఖ సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ సుధీర్ సంద్ర విద్యార్థులను కోరారు. తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. సోమవారం గాజులరామారంలోని ఎస్‌జి కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారం కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హిరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మిడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

- పాఠశాలలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఇతర నేతలతో కలిసి సందర్శించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు పాఠశాల లో త్రాగునీటి సౌకర్యం సరిగా లేదని, ప్లే గ్రౌండ్, కిచెన్ ను అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే కు విద్యార్థులు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని ఎన్నో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచామని, పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు వినోద్, రవీందర్, సువర్ణ, చింతల దేవేందర్ యాదవ్, నాయకులు ప్రవీణ్ రావు, పాఠశాల హెచ్ఎం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుష్కరిణి పునరుద్ధరణ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం, శ్రీ అన్నపూర్ణ అన్నదాన నిధి ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి పుష్కరిణి (కోనేరు) పునరుద్ధరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కె.పి విశాల్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం చాలా పురాతన మైనదన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం ఠాకూర్ రాజేందర్ సింగ్ పూర్వీకులచే నిర్మించబడిందన్నారు. జీవనది ఫౌండేషన్ వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. గతంలో ఎలాగైతే వారు హైదరాబాదును, ఇతర జిల్లాలను, తెలంగాణ రాష్ట్రం గాని, ఆంధ్ర రాష్ట్రం గాని, అన్ని ప్రాంతాలలో ఉన్న జీవదులను, ఆలయాలకు సంబంధించిన పుష్కరిణిలు (కోనేరులు) పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు శ్రీ తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ ఆచార్య తిరుమల కృష్ణ చైతన్య, శ్రీ తిరుమల రామానుజాచార్యులు, జీవనది ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ దుర్గ, జాతీయ అధ్యక్షురాలు మంజులా రాణి, కుత్బుల్లాపూర్ గ్రామస్తులు బూడిద రఘురాములగౌడ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, జిట్టా రామేశ్వర్ రెడ్డి,ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, ఠాకూర్ వీరేందర్ సింగ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, కుంట వేణు, గుడ్డి శ్రీనివాస్, ఊరడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

### -రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ఇంటి నెంబర్ 7- 4- 17/2 28వ వార్డు లోని ఎంప్లాయిస్ కాలనీలో గల ఇల్లు కందికట్ల సంధ్య మధుసూదన్ అనే ఇంటి యజమాని మున్సి పల్ నిబంధనలకు విరుద్ధంగా ఇంటిని నిర్మించారని దీనిపై చర్యలు తీసుకోవాలని సోమ వారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మున్సిపల్ నిబంధనలను పాటించకుండా మున్సిపల్ ఆదాయానికి ఎగనామ పెడుతూ రాజకీయ నాయకుల అండదండలతో మమ్ములను అడిగే వారు లేరని ధీమాతో మున్సిపల్ నుండి సాధారణ గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా తన ఇష్టం వచ్చిన తీరుగా ఎలాంటి అనుమతులు లేకుండా పై అంతస్తు నిర్మించుకోవడం జరిగినది కావున ఈ అక్రమ కట్టడంపై ఈరోజు జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు

## దేశానికి పీవీ చేసిన సేవలు మరువలేనివి

- ఆర్థిక సంస్కరణలకు ఆద్యం పోసిన మేధావి పీవీ
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం న్యూస్) :** క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి,టెక్నాలజీ,మొబైల్ రంగంలో ప్రైవేటీకరణ చేసి దేశంలో వినూత్న మార్పు తీసుకొచ్చి దేశం అభివృద్ధి విషయంలో ఇతర దేశాలకు పోటి పడేలా చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన తీసుకున్న నిర్ణయాలే దేశానికి పునదిరాళ్ళుగా మారాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు పీవీ 20వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బహుభాషా కోవిదుడుగా పేరుగాంచి కార్యకర్త స్థాయి నుండి ప్రధాని వరకు పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని అన్నారు.విద్యా వ్యవస్థలో నవోదయ పాఠశాలను నెలకొల్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్ర దాత నాగిళ్ల చంద్రకళ సంస్మరణ సభ

- నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



**జమ్మికుంట, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** ఇల్లంతకుంట గ్రామ నివాసి నేత్రదాత నాగిళ్ల చంద్రకళ (49) ఇటీవల మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాత నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభను ఏర్పాటు చేసి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చ గిరి నరహరి అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు.జ్ఞాపికను అందజేసినారు ఈ కార్యక్రమానికి సహకరించిన భర్త రవీందర్, కుమారుడు రాహుల్, కూతురు రేచల్ మరియు సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, చిటికేసి శివానందయ్య చిదురాల శ్రీనివాస్ ముత్యాల జగదీశ్వర్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## కోరపల్లి చెరువు కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**జమ్మికుంట, డిసెంబరు23, (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కొరపల్లి చెరువుని, సబ్ స్టేషన్ నిర్మాణం నుండి కాపాడాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందించినట్లు కొరపల్లి నివాసి తాటికంటీ దిలీప్ కుమార్, ప్రజాపతి ప్రకాష్,వంశీ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరపల్లి నుండి జమ్మికుంట వెళ్తున్న ప్రధాన రహదారిని అనుకుని ఉన్న కోరపల్లి పెద్ద చెరువులో విద్యుత్ అధికారులు ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో మట్టి పోసి చెరువును ఆక్రమించి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారని అన్నారు..ఇదే విషయమై జమ్మికుంట తహశీల్దార్ కి అక్టోబర్ నెలలో వినతి పత్రం అందజేశామని ఫలితం లేక ప్రజావాణి లో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.గత కాలంలో సుమారు 1988 నుండి సంవత్సరంలో 400 ఎకరాల పైగా విస్తీర్ణం కలిగిన కోరపల్లి చెరువు భారీ వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న జమ్మికుంట చెరువు, సైదాబాద్ చెరువు వర్షపు నీరు అంతా కోరపల్లి గ్రామ చెరువు లో చేరి నీటి ప్రవాహం తట్టుకోలేక చెరువు ఆనకట్ట రెండు వైపులా గండి కొట్టి చెరువు కింద ఉన్న వందలాది ఎకరాల వరి పంట రైతులకు నష్టం జరిగిందని ఆ విపత్తు జరిగిన ఐదు సంవత్సరాల వరకు రైతులు ఎటువంటి పంట వేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని జమ్మికుంట తహశీల్దార్ కి ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.. వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న చెరువు నీరు కోరపల్లి చెరువులో చేరినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి స్టేషన్ లోకి నీరు చేరి విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని తెలిపారు..

## మార్నింగ్ వాక్... రోగాలకు చెక్



**వెల్గటూర్, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.కానీ నేటి ఆధునిక జీవన శైలిలో శారీరక పటుత్వం కోల్పోతున్నారు నేటి యువత.ఉరుకుల పరుగుల జీవితం.. కాలంతో పోటీ పడుతూ సాగే జీవనం.. ఆధునిక యుగంలో జనాల నడత మారుతు న్నది.నడకకు ప్రాధాన్యం పెరుగుతున్నది. పట్నాలకే పరిమితమైన ఉదయం పూట నడక పల్లెల్లోనూ తెల్లవారక ముందే రోడ్లు మైదానాలు యువత, వృద్ధులు,మహిళలు అనే తేడా లేకుండా సందడిగా కనిపిస్తున్నాయి.పల్లెల్లోనూ ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా వేకువ జామునే నడకకు ప్రాధాన్యం ఇస్తున్నారు.ఆరోగ్యంగా ఉండటం కోసం,అలసట నుండి విముక్తి కోసం,రోగాల భారిన పడకుండా శారీరక పటుత్వం కోసం నడక వైపు మొగ్గు చూపుతున్నారు.ఇలాంటి తరుణంలో ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.నడక పై ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుంది.వెల్గటూర్ మండల కేంద్రంలో తెల్లవారు జామునే జగిత్యాల రోడ్,కోటిలింగాల రోడ్ లలో ఉదయం పూట నడకరుల గుంపులు దర్శనమిస్తున్నాయి. యువకులు,వృద్ధులు,మహిళలు మార్నింగ్ వాక్ తో తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. ఉదయం పూట నడకతో రోజంతా ఉల్లాసంగా గడుపుతామని,వయసు రీత్యా వచ్చే వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని మార్నింగ్ వాకర్స్ పేర్కొంటున్నారు.

**మార్నింగ్ వాక్‌తో ఆరోగ్యం : బయ్యపు నరేందర్ రెడ్డి**

గత కొన్నేళ్లుగా మార్నింగ్ వాక్ చేస్తున్నాను.ముఖ్యంగా చలి కాలంలో ఉదయం పూట నడక ఆరోగ్యానికి చాలా మంచిది.నాతో పాటు చాలా మంది ఉదయమే మార్నింగ్ వాక్ చేస్తుంటాం.ఆహ్లాద కరమైన వాతావరణంలో రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాం.

# బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు

- పీవీ సేవలు చిరస్మరణీయం
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పీవీ వర్ధంతి



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు దివంగత ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.పివి నరసింహారావు దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా ఈ దేశానికి సేవలు అందించిన మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పివి కే దక్కుతుందని అన్నారు.ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి, ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర కలిగిన మహనీయుడు పీవీ అని అన్నారు.భారతదేశం తీవ్రమైనటువంటి ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప చరిత్ర ఆయనది అని నాయకులు గుర్తు చేశారు.పివి సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రైతే వెన్నెముక

- అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతుకు రుణమాఫీ సన్న వడ్లకు బోనస్ కాంగ్రెస్ కే సాధ్యం



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** అన్నం పెట్టే అన్నదాతలకు అందలం రూ.21వేల కోట్ల రుణమాఫీ, రూ.500 బోనస్ దేశ చరిత్రలోనే సంచలనాత్మక విజయం సంక్రాంతి తర్వాత రైతు భరోసా తో రెట్టింపు సంబురం ఇది ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రజా ప్రభుత్వం అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి శు భాభినందనలు హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ ... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు జాతీయ రైతుదినోత్సవ శుభాకంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో రైతు దినోత్సవ వేడుకలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ప్రణవ్ కు రైతులు నాగలి ని బహుకరించారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవలను తెలిపారు. గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని,అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు.రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల పంటల్ని దోచుకునేందుకే

# నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం



**వరంగల్ డిసెంబరు 23 (నినాదం న్యూస్ ) :** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు చిర్ర సూరి అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని విమర్శించారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశమన్నారు. తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చావు తప్పి కళ్ళు లొట్టబోయిన రీతిన ప్రజలు తీర్పునిచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోకపోగా మరింత పదును పెట్టి దేశ వ్యవసాయాన్ని, రైతులను సంక్షోభంలోకి నెట్టే విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నదని కనీస మద్దతు ధర చట్టానికి హామీ ఇచ్చి నేటికీ అమలుకు పూనుకోకపోవడం సిగ్గుచేటన్నారు. గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమం ప్రారంభమైందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎస్కేయం జాతీయ నాయకుడు జగత్ సింగ్ దలైవాల 28 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నరన్నారు. కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకి స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలన్నారు. లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పంజాబీ సరిహద్దులో రైతుల పోరాటంపై అణిచివేతను ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎస్ కె యం జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ ,సుధమల్ల భాస్కర్ , వల్లందాస్ కుమార్ , కొత్తూరి ఇంద్రసేన ,ఐతం నాగేష్ పాల్గొన్నారు.

# అనుమతులు లేని హాస్పిటల్ పై చర్యలు తీసుకోండి







- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

### టిఆర్ఎస్వి నాయకులు ప్రవీణ్‌కుమార్

**జమ్మికుంట, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అమృత న్యూరో హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తూ ప్రజలను మోసం చేస్తున్న యాజమాన్యంపై, డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు టిఆర్ఎస్వి నాయకులు కాసర్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో జిల్లా వైద్య అధికారి కి పిర్యాదు ఇవ్వగా అమృత కార్డియాలాజి, న్యూరో పేరుతో ఉన్న హిస్పిటల్ మూసివేసినట్టు జిల్లా వైద్య అధికారులకు తెలిపి మళ్ళీ అమృత న్యూరో హాస్పిటల్ పేరుతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా పేద ప్రజల అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకొని అధిక ఫీజులతో అనవసరపు టెస్టుల పేరుతో అక్రమంగా పైసలు దోచుకుంటున్నార అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కరీంనగర్ గారికి ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ హాస్పిటల్ వారికి సహకరిస్తూ వస్తున్నారని అన్నారు.. అనుమతులు లేకుండా నడుస్తునటువంటి అమృత న్యూరో హాస్పిటల్ పై, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు..హాస్పిటల్ ను మూసివేసి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ని కలిసి పిర్యాదు చేస్తానని తెలిపారు..

## కాళేశ్వర ఆలయ హుండీ లెక్కింపు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఆలయ అధికారుల పర్యవేక్షణలో చేపట్టిన హుండీ లెక్కింపులో ఆలయానికి రూ.29లక్షల26వేల495 ఆదాయం వచ్చింది. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో 56 రోజుల వ్యవధిలో భక్తులు కానుకల రూపంలో హుండీలలో వేసిన నగదును ఆలయాధికారులు హుండీలు విప్పి లెక్కించగా రూ.29లక్షల26వేల495 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ మారుతి తెలిపారు.

## తెలంగాణ సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజుకుమార్ గౌడ్




**నర్సంపేట డిసెంబర్ 23 (నినాదం న్యూస్ ) :** భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) తెలంగాణ సర్కిల్ (రాష్ట్ర) ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండల కేంద్రానికి చెందిన వడ్లకొండ రాజు కుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. జాయింట్ సర్కిల్ నాలుగవ కాన్ఫరెన్స్ తెలంగాణ సర్కిల్ సర్దార్ పటేల్ ఆడిటోరియం కిమ్ టూ, నారాయణ గూడ హైద్రాబాద్ నందు జరిగిన మహా సభలో అనంత కెఆర్ పాల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు రాజు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజు కుమార్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకం సంఘం పట్ల మరింత భాధ్యత పెంచిందని అన్నారు.

## ట్రైనింగ్ కానిస్టేబుల్ మృతి



**నర్సంపేట డిసెంబరు 23 (నినాదం న్యూస్ ) :** ఆశయం నెరవేరిందని కలలు కన్న చీకటి. రాకేష్ (24 సం"లు) అనే యువకుడికి అనారోగ్యం రావడం అతని పాలిట శాపంగా మారింది. ఈ విషాదకర ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో చోటు చేసుకుంది. చీకటి.యాకలక్ష్మి ఉపేందర్ దంపతుల కుమారుడు రాకేష్ ఇటీవల టీఎస్పీఎస్సీ సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యాడు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్నాడు. ఈ నెల 27 తేదీ డ్యూటీ లో జాయిన్ కావాల్సి ఉంది. పదిహేను రోజుల క్రితం జ్వరం రావడంతో హైద్రాబాద్ లోని ఒమేగా హాస్పిటల్ లో సోమవారం ఉదయం బ్లడ్ క్యాన్సర్ తో మృతి చెందాడు. చేతికి వచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబసభ్యులు రోదన చూసి గ్రామస్తులు సైతం కన్నీరుమున్నీరుగా విలపించారు.

## జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్





**కరీంనగర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, కరీంనగర్ ముస్లిం జెఎసి జిల్లా అధ్యక్షుడు హోటల్ మానేరు అధిపతి షేక్ అబూబకర్ ఖాలీద్, పాత బజార్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అబూబకర్ ఖాలీద్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజంతో పాటు ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో అలీ భాయి, సులేమాన్, ఉస్మాన్, మహబూబ్, షంషేర్ అలీ పాల్గొన్నారు.

## రవీందర్ రెడ్డి సామాజిక సేవలు మరువలేనివి

**గోదావరిఖని డిసెంబర్ 23 నినాదం (న్యూస్ ):** రామగుండం రీజియన్ లోని ఓసిపి 3 గనిపైన రిలే ఏ .మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ధన్ భాద్ లో జరిగిన కార్యక్రమంలో రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు అందుకున్న సందర్భంగా, ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూదన్ రావు శాలువా తో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీసులో పూర్తిచేసుకుని డి జి ఎం ఎస్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మన మైన్ కు గర్వకారణం అని అన్నారు. చల్ల రవీందర్ రెడ్డి సామాజిక సేవల్లో చురుగ్గా పాల్గొంటూ గుర్తింపు పొందారన్నారు.

బెల్లీ ఫ్యాట్‌ను వెన్నలా కరిగించే

# అద్భుత ఆయుర్వేద మూలికలు.. !



బెల్లీ ఫ్యాట్ (పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు) ఆరోగ్యానికి హానికరం. ఇది కేవలం సౌందర్య సమస్య మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ప్రమాదకరం. గుండె జబ్బులు, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్‌లకు కూడా దారితీస్తుంది. కాబట్టి, బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవడం చాలా ముఖ్యం. బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడానికి ఆయుర్వేదంలో కొన్ని అద్భుతమైన మూలికలు ఉన్నాయి. వాటిలో కొన్ని ఇక్కడ చూద్దాం..

**బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించే ఆయుర్వేద మూలికలు:**

త్రికటు ఇది పిప్పళ్ళు మిరియాలు , శొంఠి ల మిశ్రమం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది మరియు కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది.

**గుగ్గుల్ :**

ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది శరీరంలోని కొవ్వును కరిగించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. త్రిఫల ఇది ఉసిరికాయ, కరక్కాయ తానికాయల మిశ్రమం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది .శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. ఇది బెల్లీ ఫ్యాట్ ను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

**విడంగ :**


ఇది శరీరంలోని కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . ఆకలిని నియంత్రిస్తుంది. మెంతులు : ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయం ఆ నీటిని తాగవచ్చు.

**కలబంద :**

ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . శరీరంలోని విష పదార్థాలను తొలగిస్తుంది. కలబంద జ్యూస్ ను ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల బెల్లీ ఫ్యాట్ ను తగ్గించవచ్చు. గ్రీన్ టీ: దీనిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. బెల్లీ ఫ్యాట్ తగ్గించడానికి ఇతర చిట్కాలు: ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. తగినంత నిద్ర పోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. వేడి నీటిని తాగాలి. ఆయుర్వేద మర్దన చేసుకోవాలి. అయితే ఈ మూలికలు, చిట్కాలు సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.


# బిస్కెట్లు తినే అలవాటుంటే ...

బిస్కెట్లు అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన చిరుతిండి. ఈ రుచికరమైన చిరుతిండి ఆరోగ్యానికి ఎంతో హానికరం అనే విషయం చాలామందికి తెలియదు. బిస్కెట్లు తినే అలవాటు ఉండటంవల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల బిస్కెట్లలో కేలరీలు అధికంగా ఉంటాయి. ఇవి మనం రోజువారీ తీసుకోవాల్సిన కేలరీల కంటే ఎక్కువగా ఉండి శరీరంలో కొవ్వు పెరిగి, ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది.



కెమికల్స్ కలుపుతారు బిస్కెట్లలో చక్కెర అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచి, డయాబెటీస్ వచ్చే ప్రమాదాన్ని తీవ్రంగా పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో హానికరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. బిస్కెట్లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు మంచిది. ఫైబర్ తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల మలబద్ధకం వస్తుంది. చాలా బిస్కెట్లలో కృత్రిమ రంగులు, రుచులు ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి. బిస్కెట్లలో అనేక రకాల రసాయనాలు కలుపుతారు. ఎన్ని నెలలు గడిచినా ముక్కిపోయిన వాసన రాకుండా ఉండేందుకు, అలాగే కరకరలాడుతూ ఉండేందుకు, రుచిగా ఉండేందుకు.. ఇలా దాదాపుగా ఆరు నుంచి ఎనిమిది వరకు రసాయనాలు కలుపుతారని, వాటిని తినకపోతే వచ్చే నష్టమేమీ ఉండదని వైద్యులు చెబుతున్నారు. పళ్లు పాడవుతాయి బిస్కెట్లలో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బిస్కెట్లలో ఉండే చక్కెర దంతాలపై పేరుకుపోయి, దంతాలు పాడవడానికి కారణమవుతుంది. కొంతమందికి బిస్కెట్లలో ఉండే కొన్ని పదార్థాలవల్ల అలర్జీ వస్తుంది. బిస్కెట్లు తరచూ తినడం వల్ల బరువు పెరుగుతారు. బిస్కెట్లు తినాలనుకుంటే తక్కువ మొత్తంలో తినాలి. చక్కెర, కొవ్వు, సోడియం తక్కువగా ఉండే ఆరోగ్యకరమైన బిస్కెట్లను ఎంచుకోండి. బిస్కెట్లకు బదులుగా పండ్లు, కూరగాయలు, గింజలు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం అన్నింటికంటే ఉత్తమం. బిస్కెట్లు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి వీటిని ఎంత తక్కువగా తీసుకుంటే అంత మేలు. ఆరోగ్యకరమైన జీవనశైలి కావాలంటే బిస్కెట్లను మానివేయాలి.

# హెయిర్ కలర్ వేసుకుంటున్నారా?




**ఇటీవల కాలంలో చాలా మంది చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడంతో కచ్చితంగా జుట్టును కలర్ చేస్తున్నారు. హెయిర్ కలరింగ్ ఇప్పుడు సర్వసాధారణ ప్రక్రియగా మారిపోయింది. ఒకప్పుడు వృద్ధాప్యం వచ్చిన తర్వాత జుట్టు తెల్లబడిన వారు మాత్రమే వేసుకునే రంగు, ఇప్పుడు ఏ వయసులో ఉన్న వారైనా వేసుకోవలసి వస్తుంది. అయితే జుట్టుకు రంగు వేసుకునే వారు కొన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.**




జుట్టుకు రంగు వేస్తే వచ్చే సమస్యలివే అయితే జుట్టుకు తరచూ రంగు వేసుకోవడం వల్ల వచ్చే ఇబ్బందులు ఏమిటి? అసలు ఎటువంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జుట్టుకు రంగు వేయడం వల్ల చాలా రకాల ఇబ్బందులు వస్తాయి. రంగుల్లో ఉండే రసాయనాలు జుట్టులో ఉండే తేమని తీసివేసి వాటిని పొడిగా చేస్తాయి. ఫలితంగా జుట్టు చిట్లి పోయి రాలిపోతుంది. జుట్టుకు రంగు వేయడం వల్ల తలలో చుండ్రు సమస్య ఎక్కువ అవుతుంది.

క్యాన్సర్ ముప్పు కూడా జుట్టు రంగులలో ఉండే పదార్థాలు కొంతమందికి అస్సలు పడవు. వీటివల్ల అలర్జీలను ఎదుర్కోవాల్సి వస్తుంది. తరచుగా జుట్టుకు రంగు వేయడం వల్ల హెయిర్ ఫాలికల్స్ దెబ్బతింటాయి. ఫలితంగా జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. కొన్ని అధ్యయనాలు ప్రకారం జుట్టు రంగులో ఉండే రసాయనాలు మనలో క్యాన్సర్ కు కారణంగా కూడా మారుతాయి. జుట్టుకు రంగు వేస్తే ఈ అనారోగ్య సమస్యలు వచ్చే చాన్స్ జుట్టుకు రంగు వేసేటప్పుడు వెలువడే వాయువులను పీల్చడం వల్ల శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాదు రంగు వేసిన జుట్టు త్వరగా జీవాన్ని కోల్పోతుంది. సూర్య రశ్మి, క్లోరిన్ నీరు వంటి వాటికి ఎక్కువగా గురి కావడం వల్ల రంగు వేసిన



జుట్టు త్వరగా రంగులు కోల్పోయి మళ్ళీ రంగు వేసుకునే పరిస్థితి వస్తుంది. ఇక గర్భిణీలు జుట్టుకు రంగు వేసుకోవడం అస్సలు మంచిది కాదు. ఇది గర్భంలోని శిశువుకు కూడా హాని కలిగించే అవకాశం ఉంటుంది.జుట్టుకు రంగు విషయంలో జాగ్రత్త అంతేకాదు జుట్టుకు రంగు వేయించుకోవడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. జుట్టుకు వేసుకున్న రంగు నిలబడాలంటే తరచూ సెలూన్ కు వెళ్లాల్సి ఉంటుంది. ఇది మన ఆర్థిక పరిస్థితి పైన కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక



జుట్టుకు రంగు వేసుకునేవారు ఇన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే జుట్టు ఆరోగ్యం విషయంలో మొదటి నుంచి జాగ్రత్తగా ఉండాలి. జుట్టుకు పోషకాలతో తెల్లబడే సమస్య దూరం మన జుట్టుకు కావలసిన పోషకాలను అందిస్తే అవి త్వరితగతిన తెల్లబడకుండా ఉంటాయి. కాబట్టి జుట్టుకు రంగు వేసుకునే ముందు జుట్టు ఆరోగ్యం గురించి తెలుసుకోవాలి. జుట్టుకు కావలసిన పోషకాలను అందించాలని మరిచిపోకుండా ఉంటే చిన్న వయసులోనే రంగు వేయాల్సిన అవసరమే రాకుండా ఉంటుంది.

ఆకాశ ఎయిర్ క్రిస్మస్ స్పెషల్ ఆఫర్లు..

# వన్ వే ఫేర్ రూ.1,499 నుంచి షురూ..



ప్రముఖ ప్రైవేట్ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్.. క్రిస్మస్ సందర్భంగా కస్టమర్లకు డిస్కౌంట్లు ప్రకటించింది. జాతీయ, అంతర్జాతీయ రూట్లలో టికెట్లపై డిస్కౌంట్ ఆఫర్ చేసింది. దేశీయ రూట్లలో టికెట్లపై రూ.1,499 (వన్ వే - One Way) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ నెల 24 నుంచి 26 మధ్య 'సేవర్', 'ఫ్లెక్సీ' ధరలపై టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. 2025 జనవరి ఏడో తేదీ నుంచి విమాన యానం చేసే వారు ఈ డిస్కౌంట్లు పొందొచ్చు. నాన్ స్టాప్, ఆకాశ ఎయిర్ నెట్ వర్క్ పరిధిలో ఎక్కడికి వెళ్లినా, వన్ వే, రౌండ్ ట్రిప్ టికెట్లకు ఈ ఆఫర్ వర్తిస్తుంది.ఆకాశ ఎయిర్ వెబ్ సైట్ (www.akasaair.com), మొబైల్ యాప్, ట్రావెల్ పార్టనర్లతోపాటు అన్ని చానెల్స్‌లోనూ విమాన టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు. విదేశాలకు వెళ్లే ప్రయాణికులు 'హాలీడే25' కోడ్ ఉపయోగిస్తే 25 శాతం డిస్కౌంట్ పొందొచ్చు. ప్రస్తుతం ఆకాశ ఎయిర్ 22 దేశీయ, ఐదు విదేశీ నగరాల మధ్య విమాన సర్వీసులు నడుపుతున్నది.దేశీయంగా ముంబై,

నినాదం మార్కెట్

అహ్మదాబాద్, చెన్నై, కోచి, ఢిల్లీ, గువాహటి, అగర్తల, పుణె, లక్నో, గోవా, హైదరాబాద్, వారణాసి, బాగ్డోర, భువనేశ్వర్, కోల్ కతా, పోర్ట్ బ్లయర్, అయోధ్య, గ్వాలియర్, శ్రీనగర్, ప్రయాగ్ రాజ్, గోరఖ్ పూర్ తోపాటు దోహా (ఖతార్), సౌదీ అరేబియాలోని జెడ్డా, రియాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని అబుదాబి, కువైట్ సిటీలకు విమాన సర్వీసులు నడుపుతోంది.

# మరో రెండేండ్ల వరకూ వీసా లేకున్నా మలేషియాకు వెళ్లొచ్చు

భారతీయులకు మలేషియా ప్రభుత్వం మరో రెండేండ్ల పాటు వీసా మినహాయింపు కల్పించింది. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా మలేషియాలో 30 రోజులు ప్రయాణించవచ్చు. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వృద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు ప్రక్రియ ప్రారంభించింది. చైనా పౌరులకు కూడా వీసా మినహాయింపు నిచ్చింది మలేషియా. తద్వారా తమ దేశంలోని కీలక కేంద్రాలకు మరింత పర్యాటకులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం కోల్ కతా కౌలాలంపూర్ మధ్య రెండు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. 2023 డిసెంబర్ ఒకటో వీసా మినహాయింపు ప్రక్రియ ప్రారంభమైంది. 30 రోజులకు రిటర్న్ టికెట్, అక్కడ బస చేయడానికి అవసరమైన నిధులు (బ్యాంకు స్టేట్ మెంట్ లేదా క్రెడిట్ కార్డులు) చూపాల్సి ఉంటుంది. మలేషియా పర్యాటక రంగానికి భారత ప్రయానికులు చాలా కీలకం.కరోనాకు ముందు 2019లో 7.35 లక్షల మంది భారతీయులు మలేషియాలో పర్యటించారు. వీసా




మినహాయింపు తర్వాత క్రమంగా భారతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నది. ఈ ఏడాది మలేసియాలో పర్యటించిన భారతీయుల సంఖ్య పది లక్షల మందిని దాటింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకూ 10,09,114 మంది భారతీయ పర్యాటకులు మలేషియాలో పర్యటించారు. 2023లో 5,83,703 మంది పర్యటించారు. 2019తో పోలిస్తే 47 శాతం, గతేడాదితో పోలిస్తే 71.7 శాతం మంది భారతీయ పర్యాటకులు పెరిగారు.

# పెండ్లిండ్ల ఎఫెక్ట్..

- **మూడు రోజుల నష్టాలకు బ్రేక్..**
- **రూ.78 వేలు దాటిన బంగారం..**
- **రూ.90 వేలకు వెండి..!**

అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయంగా స్టాకిస్టులు, ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతుతోపాటు పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో బంగారం ధర తిరిగి పుంజుకుంది. మూడు రోజుల క్షీణత నుంచి రికవరీ అయిన బంగారం ధర సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం (24 క్యారట్స్) రూ.570 వృద్ధి చెంది రూ.78,700లకు చేరుకుంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.78,130 వద్ద స్థిర పడింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.570 పెరిగి రూ.78,300 వద్ద ముగిసింది. శుక్రవారం రూ.77,730 వద్ద నిలిచింది.




సోమవారం కిలో వెండి ధర రూ.1,850 పుంజుకుని రూ.90 వేల మార్కుకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.88,150 వద్ద ముగిసింది.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.48 తగ్గి రూ.76,372లకు చేరుకుంది. కిలో వెండి కాంట్రాక్ట్స్ మార్చి డెలివరీ ధర రూ.637 పెరిగి రూ.89,029లకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారం 6.70 డాలర్లు తగ్గి రూ.2,638.40 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఔన్స్ వెండి ధర 0.72 శాతం పుంజుకుని 30.18 డాలర్లకు చేరుకున్నది.

# లాభాల బాటపట్టిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. దాదాపు ఐదు రోజుల అనంతరం మార్కెట్లు లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు అమెరికా ద్రవ్యోల్బణం తగ్గాయన్న నివేదికలు దేశీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే 78,488.64 పాయింట్ల వద్ద లాభాల్లో సెన్సెక్స్ మొదలైంది. ఇంట్రాడేలో 78,189.19 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 78,918.12 పాయింట్లకు చేరింది. చివరకు 498.58 పాయింట్లు పెరిగి.. 78,540.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్లు పెరిగి.. 23,753.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,565 షేర్లు పురోగమించగా.. 2,348 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, హిందాల్కో ఇండస్ట్రీస్, ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్ ఉన్నాయి. ఇక హీరో మోటోకార్ప్, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. సెక్టార్లలో బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, రియల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. మీడియా ఇండెక్స్ 0.4 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పతనమైంది.



# రైతు లేనిదే రాజ్యం లేదు

- ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** రైతు లేనిదే రాజ్యం లేదని...రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం మంథని సింగిల్విండో కార్యాలయంలో సింగిల్ విండో రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిలకు శాలువాలు, రైతు కండువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు నారు వేసినప్పటి నుండి పంట చేతికచ్చే వరకు మట్టిలో మట్టయి రేయింబవళ్లు శ్రమిస్తే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదని, ఈ రోజు ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లె అని, అలాంటి రైతులు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదని, అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక వైపు అతివృష్టి, మరో వైపు అనావృష్టి అనునిత్యం రైతులను వెంటాడుతూనే ఉంటాయని, దేశాన్ని రక్షించే జవాన్ కు ఎంత ప్రాముఖ్యత ఉందో... పట్టెడన్నం పెట్టే రైతన్నలకు అంతే ప్రాముఖ్యత ఉందని అన్నారు. అలాంటి అన్నదాతలకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. భారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవంగా జరుపుకుంటామని, ఇతను చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారి చట్టం రద్దయి కౌలు దారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వల్లే ఈ రోజు అనేక మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రైతులకు క్వింటాళ్ కు రూ.500 బోనస్ అందిస్తుండటంతో రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. అలాగే రాబోయే సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అమలు కానుందని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సవాయి గణేష్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి,డిసెంబర్ 23(నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతు కూలీలతో కలసి వరి నాటు వేసిన మనాలి

### -మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్



**గోదావరిఖని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** పాలకుర్తి మండలం మండలంలోని పాలకుర్తి గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో, పాల కుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ, వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ రైతులకు సూచనలు చేశారు.ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్నాలకు బోనస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన జెకెప షోటోఖాన్ విద్యార్థులు



**మంథని టౌన్ డిసెంబర్ 23(నినాదం న్యూస్):** పెద్దపల్లి లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సి.ఎం. కప్ కరాటే ఎంపిక పోటీలలో ఇనిస్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో మంథనీకి చెందిన జె కె ఏ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి గోల్డ్, సిల్వర్ మోడల్స్ సాధించారు. సీనియర్స్ విభాగంలో పైడిపాటి బాబీ వర్మ, బొద్దేళ ఇంద్రాణి, తంబూరి రోహిత్, గోల్డ్ మెడల్స్, జూనియర్స్ విభాగంలో లో పొట్ల శ్రవణ్ కుమార్, రంగు శ్రీ చరణ్ గోల్డ్ మెడల్స్, క్యాడిట్ విభాగంలో తోట హాసిని, దొంతుల సాయి దివ్య తేజస్విని, బేరా ఆదిత్య తేజ, దుల్గచ్ దేవాన్ష్, గోల్డ్ మెడల్స్, గట్టు నాగచైతన్య, సోలాంకి నివాస్ సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. డిసెంబర్ 31 నుండి జనవరి 1,2 తేదీలా వరకు హైదరాబాద్ లో జరగపోయే రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులను జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య , పెద్దపల్లి జిల్లా ఎస్. జి. ఫ్ సెక్రెటరీకొమురోజు శ్రీనివాస్ ,శంకర్ గౌడ్ ,పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్లు అభినందించారు.

## మహిళా కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలి...

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 23(నినాదం న్యూస్):** రైస్ మిల్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల వే తనాలు వెంటనే పెంచాలని రైస్ మిల్స్ ఓనర్స్ అ సోసియేషన్ నాయకులకు వినతి పత్రం అంద జే శారు.ఈ సందర్భంగా సిఐటియుజిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న మహి ళా కార్మికుల వేతన ఒప్పందం జరిగి 3 సంవత్స రాలు గడుస్తుందనిఅన్నారు నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,పెరిగి న ధరలకు అనుగుణంగా రోజుకు 2వందల 50 రూపాయల వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. భారదాన ఘట్టాలకు ప్రస్తుతం ఉన్న రేటు పై 20 రూపాయలు పెంచాలని,పీఎఫ్,ఈఎస్ఐ,ఇన్సూ రెన్స్,సెలవులు,బోనస్ తదితర చట్టబద్ధ సౌకర్యా లు కల్పించాలని,మహిళాకార్మికులకు ప్రత్యేక వా ష్ రూమ్స్ పని స్థలాల్లో ఏర్పాటు చేయాలని, వా షింగ్ అలవెన్సు ఇవ్వాలని,సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని కోరారు. సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య ,గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమ ల్లు, రైస్ మిల్ మహిళ కార్మికుల యూనియన్ అ ధ్యక్షులు గున్నాల అన్నపూర్ణ ,ు పాల్గొన్నారు.

## జిల్లా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నిక





**పెద్దపల్లి,డిసెంబర్ 23(నినాదం న్యూస్):** సోమవారం రోజు పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ ఎన్నిక బాలసాని వెంకటేష్, మల్లెబోయిన శ్రీనివాస్, నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.జిల్లాలో పత్రిక సంపాదకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉండాలని తీర్మానించారు.అనంతరం పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవకం ఎన్నుకున్నారు.పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చేగొండ రవి కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎన్ డి తివారి, కోశాధికారిగా బొల్లం వేణు,ప్రచార కార్యదర్శిగా పల్లె శాంతిరాజ్,కార్యవర్గ సభ్యులుగా మల్లెబోయిన శ్రీనివాస్, బాలసాని వెంకటేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడ్డ అధ్యక్షులు చేగొండ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దేశానికి వెన్నుముక రైతు.. వారి ఆత్మ గౌరవాన్ని పెంచాలి

### -ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవ సరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆ ల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టా రు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎ దగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. (

## ఎమ్మెల్యే చొరవతో పూర్తయిన డ్రైనేజీ పనులు



**గోదావరిఖని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** అంతర్గాం మండలం అకెనపల్లి గ్రామం లో గొల్ల వాడా కు ఎంతో కాలంగా డ్రైనేజీ అసంతృప్తిగా ఉండడంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోవడంతో సానుకూలంగా స్పందించి, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని గాద సుధాకర్ ఆధ్వర్యంలో గొల్లవాడకు 3 లక్షల 60 వేల ప్రభుత్వ ఇంట్రెస్ట్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా డ్రైనేజ్ పనులు పూర్తి చేయడం జరిగింది. గాదె సుధాకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ సహకారం తో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని కోఆర్డినేటర్ గాదె సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నెముక రైతు... రైతు లేనిదే రాజ్యం లేదు

- శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మమత
- ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** దేశానికి వెన్నెముక రైతు అని,రైతు లేనిదే రాజ్యం లేదని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మమత రై తులను కొనియాడారు.సోమవారం సుల్తానాబా ద్ మండల కేంద్రంలోన శ్రీ చైతన్య పాఠశాలలో జా తీయ రైతుల దినోత్సవంఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తొర్రి కొండ ఓదెలు, కూ కట్ల రాములు,విజ్జిగిరి రాజేశం,రాజమల్లు శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ రైతు లేనిదే రా జ్యం లేదని,మానవ మనగడకుతనబ్రతుకును అ న్నం మెతుకుగా మార్చేది అన్నదాత అని,వారి సే వలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిప ల్ మమత తోపాటు, ఏవో రంజిత్, డీన్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మా నస విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్జీ 2 ఏరియా లో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు



**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 23, నినాదం న్యూస్:** ఆర్జీ 2 ఏరియా లో సింగరేణి దినోత్సవ వేడుకలు ఏ పి జె అబ్దుల్ కలాం స్టేడియం నందు ఆర్జీ 2 జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఘనంగా ప్రారంభించారు. వేడుకలలో భాగంగా మొదట ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకంక్షాలు తెలియజేశారు, కేక్ కట్ చేసి జి ఎం కార్యాలయం నందు ఉద్యోగులతో పంచుకున్నారు.మన సింగరేణి అనేక ఒడిదుడుకులు ఆధుగమించింది, అధునాతన సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ ముందుకు సాగుతుందని,మన సంస్థ పది కాలాల పాటు మనుగడలో ఉండాలంటే ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతతో విధులు నిర్వహించాలని జి ఎం అన్నారు, మన ఏరియా కు కేటాయించిన లక్ష్యాలను రక్షణ తో సాధించాలని అన్నారు.సాయంత్రం జరిగే ప్రధాన వేడుకలలో ఉత్తమ సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని,ఉద్యోగులు వాటి కుటుంబ సభ్యులు,పరిసర గ్రామ ,ప్రాంత ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రెస్క్యూ కె.శ్రీనివాస్,ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ఏ ఐ టి యూ సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యామ్సన్, అధికారుల సంఘం అధ్యక్షులు ఓసిపి 3 ప్రాజెక్టు అధికారి మధుసూదన్,ఎస్ ఓ టు జి ఎం ఎం. రాముడు,వికెపి ప్రాజెక్టు అధికారి ఏ. నెహ్రు, ఏరియా ఇంజినీర్ నరసింహన్, ఏరియా ల అధికారులు, రక్షణ అధికారులు,ఇంజినీర్లు,మెడికల్ సూపరింటెంట్, క్వాలిటీ మేనేజర్,పర్యావరణ అధికారి, ఎస్టేట్ అధికారి,వివిధ విభాగాల అధికారులు,యూనియన్ నాయకులు,ఉద్యోగులు, మహిళా క్లబ్ సభ్యులు,సేవా సభ్యులు,పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## సేయింట్ పాల్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**గోదావరిఖని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** గోదావరిఖని లోని స్థానిక గాంధీ నగర్ లో ఉన్నటువంటి సెయింట్ పౌల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకలు ఘనముగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోదావరిఖని ఒకటవ టౌన్ సి ఐ ఇంద్ర సేన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ తో పాటు ఆటలలో కూడా రాణించాలని తద్వారా మానసిక ఉల్లాసం తో పటు శారీరక దృఢత్వం అలవడుతుందని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ విని వినియోగం తగ్గించాలని,ఏదయినా ఆపద వస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి గని 100 కి గని డయల్ చేసి చెప్పాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులందరూ బాగా చదివి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ శిబిన్ జాన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోని విద్యార్థులందరూ మంచి నడవడిక నేర్చుకోవాలని తద్వారా ఉత్తమ బావి భారత పౌరులుగా ఎదగాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఉన్న కొద్దిపాటి సమయాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సంధించి తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ వాని మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు

## సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు

- అభినందించిన ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ సంజీవ్‌కుమార్




**సుల్తానాబాద్,డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో,కబడ్డీ, వాలీబా ల్, బాక్సింగ్, అథ్లెటిక్స్,క్రీడాపోటీలలోఐపీఎస్ వి ద్యార్థులుసత్తా చాటిరాష్ట్రస్థాయికి ఎంపికయ్యా రు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కు మార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఎంపికైన క్రీడాకారు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యా యామ ఉపా ధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**మంథని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలు గాపెద్దపల్లి జిల్లా మైనార్టీ సీనియర్ అసిస్టెంట్ అప్సాన్ అబురార్ మంథని మున్సిపల్ చైర్మన్ రమా హాజరై ముందస్తుగా సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఎం సి పి ఎఫ్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్, ఉపాధ్యక్షులు దైవ కృపాకర్, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి జోషి, కోశాధికారి జయరాజ్, సభ్యులు జోసెఫ్, నవీన్, సుదర్శన్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, ఫాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కౌన్సిలర్ వీకే రవి లతో పాటు ఏసుక్రీస్తు సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం



**ధర్మారం డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** ఈ రోజు జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో, ఎర్రగుంటపల్లి లోని పొలాల వద్ద ఉన్న రైతులను ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులే నిజమైన హీరోలు అని తెలియజేస్తూ వారికి స్వీట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ లయన్ పి.మునిందర్ రెడ్డి,సెక్రటరీ ముజాయిద్, ట్రెజరర్ కట్ట రమేష్, వి.పి3 నాడెం. శ్రీనివాస్ ,లయన్ సభ్యులు మల్లేశం,రైతులు జీళ్ల కనకయ్య,మేడవేని చిన్నయ్య, గాజుల చంద్రయ్య, ఒడ్నాల రాజయ్య,రాంరెడ్డి,సతీష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

### -ఘనంగా అయ్యప్ప పడిపూజ



**మంథని టౌన్ డిసెంబర్ 23 (నినాదం న్యూస్):-** మంథని పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన పడిపూజలో అయ్యప్ప భక్తుల నామస్మరణంతో మారుమోగింది. పట్టణంలోని అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీపాద చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని అయ్యప్పగురుస్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి పడిపూజ కనువిందు చేశారు. నా జన్మ ధన్యమైంది పడిపూజకు హాజరు కావడం కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందడం అదృష్టంగా భావించి మణికంఠ దేవుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని ఆ దేవుని వేడుకున్నారు. మహా పడి పూజను అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు సంజీవ్ నంబూద్రి అయ్యగారు ఘనంగా నిర్వహించడం పట్ల భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, జనులు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు.



### సూరారం కాలనీ సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో

# ఘనంగా గణిత దినోత్సవం

**సులభ పద్ధతిలో గణితం నేర్చుకునే విధంగా నమూనాల తయారీ - చూపరులను ఆకట్టుకున్న గణిత శాస్త్ర ప్రదర్శన**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఓం జెండా వద్ద సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులకు ఎంతో కఠినమైన గణితశాస్త్రమును అత్యంత సులభ పద్ధతిలో గణిత సమస్యలకు పరిష్కారం చూపే విధంగా విద్యా ర్థులు పలు రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలలో సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ఉపాధ్యాయుల సూచనలు సలహాల మేరకు పలు రకాల గణిత సమస్యలకు, ప్రశ్నలకు సమాధానాలు సులభ పద్ధతిలో తెలుసుకునే విధంగా నమూనాలలో పొందుపరిచారు. గణిత శాస్త్ర ప్రదర్శ నలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొని విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి నమూనాలకు సంబంధించిన గణిత శాస్త్రంలోని సమస్యలకు పరిష్కారం చూపే విధంగా విద్యార్థులతో సమాధానాలు రాబట్టారు. అనంతరం సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాల యాజమాన్యం, గణిత శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులపై చూపే ప్రత్యేక శ్రద్ధ గణిత శాస్త్ర ప్రదర్శనకు నిదర్శనమని పలువురు అభినందిం చారు. సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో అభివృద్ధి సాధిం చుటకు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ టి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యా ర్థులకు జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు పాటిస్తూ, కాలానుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో పాల్గొనే విధంగా తీర్చి దిద్దడం తమ పాఠశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. తమ పాఠశాలకు వచ్చే పూర్వ ప్రాథమిక స్థాయి( నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) విద్యార్థుల నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు అందరినీ క్రమశిక్షణకు మారుపేరుగా మార్చుతూ కుటుంబ వ్యవస్థ, బంధు ప్రీతి, నేర్పించడం ప్రత్యేకతగా భావించామన్నారు. సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్‌తో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు పోటీ పరీక్షలలో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తమ పాఠశాల అధ్యాపక బృందం కు ప్రత్యేక అభినందనలు తెలి పారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి రహిత జిల్లాగా మార్చడమే పోలీసుల లక్ష్యం

- గంజాయి అక్రమ రవాణా అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్
- నలుగురు వ్యక్తులు, రూ.40 లక్షల విలువచేసే గంజాయి, స్విఫ్ట్ కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ఎస్పీ కిరణ్ ఖరే చెప్పారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అంతర్రాష్ట్ర సభ్యుల ముఠాను అరెస్టు చేసి నలుగురు వ్యక్తులు, 160 కిలోల గంజాయి, రవాణాకి వినియోగించిన స్విఫ్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకోగా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం నిర్వహించిన ప్రెస్మీట్ వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈస్ట్ గోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన తోట మాధవరావు, ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండ గ్రామానికి చెందిన భీమ్ ప్రసాద్, సోమ్రా టాక్రె, విశాఖపట్నం కి చెందిన కర్ణ పట్నాయక్‌లు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండ గ్రామానికి చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి జిల్లా పరిసర ప్రాంతాలలో అమ్ముటకు షిఫ్ట్ కార్లో తీసుకొని వస్తున్నారు. ఈ క్రమంలో గణపురం మండలం రవి నగర్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గంజాయి రవాణా ముఠా వాహనంతో సహా పట్టుబడ్డారు. కాగా పట్టుబడ్డ ముఠాలోని సభ్యులను విచారించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, షిఫ్ట్ కారు, 160 కిలోల గంజాయిని స్వాధీనపరుచుకొని నిందితులను కోర్టుకు హాజరు పరచడం జరిగిందని తెలిపారు. అనంతరం మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా, సేవిస్తున్న వారి మీద పోలీసులు పటిష్ట నిఘా పెట్టి పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించుటకు అలాగే జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు. గంజాయి నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన ఏ సమాచారమైనా జిల్లా యాంటీ నార్కోటిక్ టీమ్ ఫోన్ నెంబర్ 8712658111 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డి.ఎస్.పి ఏ. సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్యాల సిఐ డి.మల్లేష్, సిసిఎస్ ఎస్ఐలు సాంబమూర్తి, రమేష్, గణపురం ఎస్ఐ అశోక్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# బీజేపీ... కాంగ్రెస్‌లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే

**మంథనిలో అంబేద్కర్ గురించి మాట్లాడరు, పేరు ఎత్తరు - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని డిసెంబర్ 23 (నినాదం న్యూస్):** బారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అంబే ద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ, కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమా నించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హోంమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే మంథనిలో మాత్రంకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయన పేరుఎత్తరని ఎద్దేవా చేశారు. మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు. దేశంలోని 140కోట్ల ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని కొట్లాడి ఓటు హక్కు కల్పిం చారని ఆయన గుర్తు చేశారు. మంథని ప్రాంతంలో ఏ మహనీయుడు గౌరవించబడటం లేదని, కేవలం ఒక్క కుటుంబానికి చెందిన ఇద్దరు తప్ప ఎవరిని గౌరవించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కాకా లాంటి నాయకుడికి సైతం గౌరవం దక్కడం లేదన్నారు. తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని, మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని ఆయన ఈసందర్బంగా స్పష్టం చేశారు.



# కాళేశ్వర ఆలయ హుండీ లెక్కింపు...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఆలయ అధికారుల పర్య వేక్షణలో చేపట్టిన హుండీ లెక్కింపులో ఆలయానికి రూ.29లక్షల 26 వేల 495 ఆదాయం వచ్చింది. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో 56 రోజుల వ్యవధిలో భక్తులు కానుకల రూపంలో హుండీలలో వేసిన నగదును ఆలయాధికారులు హుండీలు విప్పి లెక్కించగా రూ.29లక్షల 26వేల495 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ మారుతి తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# క్యూట్ భామలతో వెంకీ మాస్ ట్రీట్



సంక్రాంతికి ఈసారి టాలీవుడ్‌లో అసలైన వైబ్ కనిపించబోతోంది. ముఖ్యంగా ప్రేక్షకులను మురిపించే క్రమంలో విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా ప్రమోషన్స్ శరవేగంగా సాగుతున్నాయి. ఈ చిత్రంలోని ఓ స్పెషల్ సాంగ్ కోసం వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి రంగురంగుల పండుగ తరహా సెట్స్‌లో మాస్ ట్రీట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పోస్టర్ తాజాగా విడుదల చేశారు. ఈ సాంగ్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేకంగా రంగురంగుల సెట్‌ను నిర్మించి, సంక్రాంతి పండుగ జ్ఞాపకాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం సిద్ధమైంది. భీమ్ సిసిరోలియో సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే "గోదారి గట్టు", "మీనూ" లాంటి పాటలతో సెన్సేషన్ క్రియేట్ చేసింది. వీటిలో గోదారి గట్టు పాట గ్లోబల్ టాప్ 20 వీడియోల్లో స్థానం సంపాదించడం విశేషం. వెంకటేష్ సంక్రాంతి టైమ్ లో ఏ సినిమాలతో వచ్చినా కూడా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేయగలరు. ఫ్యామిలీ ఆడియెన్స్ ఆయన సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన గోదావరి ప్రాంతానికి చెందిన వినోదభరిత పాత్రలో కనిపించనున్నారు. వెంకీకి జోడీగా ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కలిసి యంగ్ మరియు ఫ్రెష్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనున్నారు. ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో చిత్రాలతో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్న ఈ డైరెక్టర్, వెంకటేష్‌తో హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. దిల్ రాజు సమర్పణలో ఈ చిత్రాన్ని శిరీష్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



**గూగుల్ సెర్చింగ్‌లో నెంబర్‌వన్‌గా.. త్రిప్తి డిమ్రీ**

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్ట్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంత మంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

## ఇసారి ఆ తప్పు జరగదు : ప్రశాంత్‌నీల్

నినాదం సినిమా



ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా 700కోట్ల వసూ ళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్ నీల్ 'సలార్ 2 శౌర్యాం గపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తు న్నారు. ఈ నేపథ్యంలో వారందరి కోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్ నీల్. ఆయన మాట్లాడుతూ 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా- వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

# బాహుబలి-2 రికార్డ్ బ్రేక్..!

**మూడువారాలు దాటిన తగ్గేదెలే అంటున్న పుష్ప-2..!**



అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప-2 మూవీ కలెక్షన్లు కొనసాగు తున్నాయి. హిందీ బెల్ట్‌లో సరికొత్త రికార్డులను సృష్టి స్తున్నది. మూవీ విడుదలైన 18వ రోజున (డిసెంబర్ 22న) సైతం రూ.33. 25కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. మూడోవారం వీకెండ్‌లో రూ.72.3కోట్లు వసూలు చేసింది. పలు చిత్రాల ఓపెన్సింగ్స్‌కు సైతం ఇంత కలెక్షన్స్ రాలేవని.. మూవీ కలెక్షన్స్‌ని ట్రాక్ చేసే 'శాక్‌నిల్క్' పేర్కొంది. వీకెండ్ శనివారం రూ.14.3కోట్లు, శనివారం రూ.24.75కోట్లు, ఆదివారం రూ.33.25 కోట్లు వచ్చాయని శాక్‌నిల్క్ చెప్పింది. దాంతో మొత్తంగా పుష్ప వసూళ్లు రూ.1,062.9కోట్లకు చేరాయని పేర్కొంది. దాంతో బహుబలి-2 మూవీ కలెక్షన్స్ రికార్డును పుష్ప-2 అధిగమించినట్లేనని సినీ పండితులు పేర్కొంటున్నారు. ఇక వీకెండ్ కలెక్షన్స్ అన్నీ కలుపుకొని ప్రపంచ వ్యాప్తంగా కలెక్షన్స్ రూ.1600 కోట్లు దాటి.. అత్యధికంగా వసూళ్లు రాబట్టిన మూడో ఇండియన్ సినిమాగా నిలిచింది. క్రిస్మస్ సెలవులు, న్యూ ఇయర్ వరకు సెలవులు ఉండడంతో కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# క్రికెట్‌కు సచిన్ ఎలాగో..

# ఇండియన్ సినిమాకు శంకర్ అలాగా : రామ్‌చరణ్

శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్. శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్రక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.



## ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావులేదు : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు తావు లేదని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించ కూడదన్నారు. సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన అంశం కోర్టులో ఉందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎక్స్ వేదికగా అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741